నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
1
శుక్రవారం | ఫిబ్రవరి 02, 2024 | www.navatelangana.com

విద్యుత్ బకాయి వసూలుకు స్పెషల్ డ్రైవ్

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్



మండలంలో పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బకాయిలు వసూలు చేయడానికి గురువారం ట్రాన్స్కో డిఈ గణేష్ ఆధ్వర్యంలో ట్రాన్స్కో అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈ గణేష్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా కోటి 67 లక్షల బకాయిలున్నట్లు తెలిపారు. వాటిని వసూలు చేయడానికి మండల వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. బకాయిలు చెల్లించిన వారి విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట ఏఈ మనోరంజన్, లైన్ ఇన్‌స్పెక్టర్ సురేందర్, లైన్‌మెన్ శశికాంత్‌రెడ్డి, ట్రాన్స్‌కో సిబ్బంది పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-బోధన్



పట్టణంలోని 37వ వార్డులో గురువారం మున్సిపల్ కౌన్సిలర్, మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ మాసిని వినోద్ సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా మంజూరైన నిధులతో పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. నిధులు మంజూరు చేసిన మున్సిపల్ చైర్మన్ పద్మావతికి, కమిషనర్ ఖమర్ ఆహ్మద్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు, నాయకులు సుధాకర్ చారి ఉన్నారు.

పరిధికి మించి..

సరిపడా బస్సులు లేక ఆటోల్లో విద్యార్థుల తరలింపు.. ప్రయివేటు స్కూళ్ల నిర్వాకం

నవతెలంగాణ-కామారెడ్డి

'క్షేమంగా వెళ్లు. మంచిగా చదువుకొని తిరిగిరా.' అని ఎంతో ప్రేమగా విద్యార్థులను తల్లిదండ్రులు స్కూలుకు పంపిస్తే.. ప్రైవేట్ విద్యా సంస్థలు డబ్బులకు కక్కుర్తి పడుతూ బస్సులలో విద్యార్థులను కిక్కిరిసి కూర్చోబెడుతున్నారు. దీంతో విద్యార్థులు అతి కష్టం మీద పాఠశాలకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్నారు. వేలకు వేలు ఫీజులు తీసుకుంటున్న ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యార్థులను క్షేమంగా ఇంటికి తిరిగి పంపించాల్సింది పోయి.. ఇబ్బందులతో పంపిస్తున్నారు.

ప్రైవేట్ విద్యా సంస్థలు గ్రామాల నుంచి విద్యార్థులను పాఠశాలకు తరలించడానికి స్కూల్ ఫీజులు కాకుండా అదనంగా బస్సు చార్జీల పేరిట సుమారు రూ.3000 నుంచి 6000 వరకు వసూలు చేసి విద్యార్థులను తీసుకువస్తారు. ఒక్కో స్కూల్ బస్సులో సుమారు 20 నుంచి 30 మంది విద్యార్థులను తీసుకురావాల్సి ఉండగా.. ఎక్కడ కూడా విద్యార్థులకు ఇబ్బందులు కలగుండా గ్రామాల నుంచి తీసుకువచ్చి తిరిగి విద్యార్థుల ఇంటి వద్ద సురక్షితంగా పంపించాల్సిన బాధ్యత ప్రైవేట్ విద్యా సంస్థలపై ఉంది. అలాంటిది పాఠశాలలు నిబంధనలను అనుసరించకుండా తమ ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. విద్యాశాఖ, ఆర్టీవో అధికారుల కండ్లుగప్పి పరిమితికి మించి విద్యార్థులను స్కూల్



మినీవ్యానులో కిక్కిరిసిన విద్యార్థులు

బస్సు, ఆటోలలో తరలిస్తున్నారు. అయినా అధికారులు కనీసం పట్టించుకోవడంలేదని, తనిఖీలకు ఆమడ దూరంలో ఉండి ప్రమాదం జరిగితే తప్ప స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

కామారెడ్డి జిల్లాలో ప్రైవేట్ విద్యా సంస్థలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ స్కూల్ బస్సులలో 20 మంది విద్యార్థులను తరలించాల్సి ఉండగా 40 నుంచి 50 మంది విద్యార్థులను తరలిస్తున్నారు. అదేవిధంగా పాఠశాలలో సరిపడా స్కూల్ బస్సులు లేని కారణంగా ఒక్కో ఆటోలో 25 మంది విద్యార్థులను తరలిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. భిక్కనూరు పట్టణంలో ఓ ప్రైవేటు బస్సులో సరిపడా స్కూల్ బస్సులు లేక ఒక్కో గ్రామానికి ఆటోలను ఏర్పాటు చేసి 25 మంది విద్యార్థులను తరలిస్తున్నారు. ఉన్న ఒక్క స్కూల్ బస్సులో 45 మంది విద్యార్థులను ఎక్కించుకొని విద్యార్థులను తీసుకెళ్తున్నారు. భిక్కనూరు పట్టణంలోని ఓ ప్రైవేట్ విద్యా సంస్థ బస్సు గురువారం విద్యార్థులను తీసుకువస్తున్న సమయంలో అదుపుతప్పి ప్రమాదం జరిగిందని, ఈ ప్రమాదంలో విద్యార్థులకు, ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నట్టు సమాచారం.

విద్యా సంస్థలను నమ్మి వేలకు వేలు ఫీజులు చెల్లించి తమ పిల్లలు పాఠశాలకు క్షేమంగా వెళ్లి వస్తున్నారనుకుంటే ఒకరిపై ఒకరు కూర్చొని, ప్రమాదమని తెలిసినా ఇబ్బందికరంగా విద్యార్థులను తరలిస్తూ ప్రాణాలతో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి. విద్యార్థుల జీవితాలతో ప్రైవేటు విద్యాసంస్థలు చెలగాటమాడుతున్నా అటు విద్యాశాఖ అధికారులు కానీ, ఇటు ఆర్టీవో అధికారులు కానీ పరిశీలించి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా విద్యాశాఖ, ఆర్టీవో అధికారులు స్పందించి పరిమితికి మించి విద్యార్థులను బస్సులలో, ఆటోలలో తరలిస్తున్న విద్యా సంస్థలపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు, గ్రామస్తులు, ప్రజలు కోరుతున్నారు.

అవినీతిరహిత పాలనే ప్రభుత్వ ధ్యేయం

- ఇందుకు అధికారులు సహకరించాలి
- రాష్ట్ర ఎస్సి, ఎస్టి, ఓబిసి, మైనారిటీ శాఖల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ

నవతెలంగాణ-కామారెడ్డి

అవినీతిరహిత పారదర్శకమైన పాలన అందించడమే ప్రభుత్వ ధ్యేయమని, ఇందుకు అధికారులు పూర్తిగా సహకరించవలసినదిగా రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, ఓబిసి, మైనారిటీ శాఖల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అధికారులను కోరారు. ప్రభుత్వ సలహాదారుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం గురువారం తొలిసారిగా కామారెడ్డి పట్టణానికి వచ్చిన షబ్బీర్‌అలీని జిల్లా అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారుల సంక్షేమ సంఘం ముద్రించిన నూతన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొంతమంది అధికారుల అవినీతి కారణంగా ఆ శాఖకే గాక వ్యవస్థకే చెడ్డ పేరు వస్తుందని అన్నారు. ప్రజలకు ప్రభుత్వ అధికారులపై ఎంతో నమ్మకముందని ఆ నమ్మకాన్ని వమ్ముచేయకుండా పేదప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ పారదర్శకంగా పనిచేయాలని కోరారు. తాను మంత్రిగా పనిచేసిన కాలంలో గ్యాస్, పవర్ ప్లాంట్, బొగ్గు, విద్యుత్‌కు తదితర వాటికి సంబంధించి దేశంలో ఉన్న పెద్దపెద్ద పరిశ్రమలతో వ్యవహారాలు నిర్వహించానని, ఇంతవరకు తనపై ఎటువంటి మచ్చలేదని అన్నారు. ఇది ముఖ్యమంత్రి నియోజకవర్గంగా భావించి జిల్లాను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుపుటలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న షబ్బీర్ అలీ

ప్రభుత్వం హామీఇచ్చిన 6 గ్యారంటీలలో రెండిటిని ఇప్పటికే అమలు చేస్తున్నామని, మిగతా గ్యారంటీలను కూడా పక్షం రోజులలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పేద ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు చేరేవిధంగా అధికారులు పనిచేయాలని కోరారు.

జిల్లా అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజారామ్ మాట్లాడుతూ.. అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వానికి అన్ని విధాలా సహకరిస్తామన్నారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో పయనించుటలో శాయశక్తులా కృషి చేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఆర్.డి.ఓ. శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పి సీఈఓ సాయగౌడ్, జిల్లా అధికారులు దయానంద్, సతీష్‌యాదవ్, మురళి, శ్రీనివాస్, లాలు నాయక్, వరదారెడ్డి, సింహరావు, సురేందర్‌కుమార్, భాగ్యలక్ష్మి, శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూత

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పద్మాజివాడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 తరగతి విద్యార్థులకు స్నాక్స్ కొరకు ఎర్రవాటి సులోచన గంగిరెడ్డి రూ.5000 అందజేశారు. పదవ తరగతి విద్యార్థులు ప్రత్యేక తరగతులకు ఉదయం సాయంత్రం కొరకు అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సులోచన గంగారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనం తనిఖీ

నవతెలంగాణ-పోతంగల్

మండలంలోని జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో గురువారం ఆర్‌డివో రాజగౌడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి, విద్యార్థులతో ముచ్చటించారు. ఆరోగ్యం, నైపుణ్యంతో కూడిన విద్య ముఖ్యమని సూచించారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన సిద్దాపూర్ గ్రామస్తులు

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని సిద్దాపూర్ గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని జుక్కల్ మేజర్ జీపీ పరిధిలోని సిద్దాపూర్ గ్రామంలోని చెరువు కట్టపైన దశాబ్దకాలం క్రితం రోడ్డు వేశారు. కొన్నేండ్లుగా చెరువు కట్టపైన రోడ్డుకు ఇరువైపులా ముండ్లపొదలు పెరిగిపోయాయి. సీసీ రోడ్డు నాణ్యతగా లేకపోవడంతో రోడ్డుకు చీలికలు, గుంతలు ఏర్పడ్డాయి. ముళ్లపొదలు ఇరువైపులా పెరిగిపోవడంతో ఎదురెదురుగా వస్తున్న వాహనదారులకు కనపడకపోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. దీంతో స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ఎంపిపి లక్ష్మణ్ పటేల్ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్ దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ముళ్ల పొదలు తొలగించాలని సంభందిత శాఖ అధికారులకు, స్థానిక నాయకులకు ఆదేశించారు. గురవారం ముళ్లపొదలు యంత్రాలతో తొలగించేందుకు పనులను ప్రారంభించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

16న సమ్మెలో పాల్గొంటాం

నవతెలంగాణ-వర్ని

ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాపిత గ్రామీణ బంద్ సమ్మెలో తాము కూడా పాల్గొంటామని ఆశా కార్యకర్తలు గురువారం మోస్రా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సూపర్ వైజర్ సాయమ్మకు సమ్మె నోటీసు అందజేశారు.

వరిపంటల పరిశీలన

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని సజ్జనపల్లి గ్రామంలోని వరి పంటలను వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రశాంత్‌కుమార్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్శనలో ప్రస్తుతం వరిలో సోకుతున్న తెగుళ్ల గురించి రైతులకు వివరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వరిలో మొగిపురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నదని, దీని నివారణ కోసం క్లోరోపైర్పాస్ అనే మందును ఎకరాకు 500 మిల్లీలీటర్లు లేదా కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ ఎకరాకు 400 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. అదేవిధంగా బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు లక్షణాలు కనిపించాయి. దీని నివారణ కోసం ప్లాంటమైసిన్ 50 గ్రాములు ఎకరాకు పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. ఇదేవిధంగా వరి పంట సందర్శనతో పాటు గ్రామంలో రైతులు వేసిన పంటల వివరాలను కూడా వ్యవసాయ విస్తరణ అధికారి క్షేత్రస్థాయిలో తీసుకొని క్రాపు బుకింగ్ పోర్టల్ నందు నమోదు చేసినట్టు వివరించారు. కార్యక్రమంలో రైతులు పుట్టి పోచయ్య, గుండబోయిన సాయిలు, బాల పోచయ్య తదితరులున్నారు.

రగ్బీలో రాష్ట్రస్థాయికి ఆర్కిడ్స్ పాఠశాల విద్యార్థులు

- అభినందించిన పాఠశాల చైర్మన్, ప్రిన్సిపాల్

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలోని ఆర్కిడ్స్ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగే రగ్బీ క్రీడలకు ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్, ప్రిన్సిపాల్ సిహెచ్.గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. కాగా గురువారం విద్యార్థులను అభినందించారు. ఆర్కిడ్స్ హైస్కూల్ పాఠశాలకు చెందిన వి.మధుప్రియ, వై.మనీష్ ఆయన అభినందించి, జాతీయస్థాయిలో ప్రతిభ చూపించి ఆర్కిడ్స్ పాఠశాల పేరుతో పాటు కామారెడ్డి జిల్లా పేరును రాష్ట్రస్థాయిలో వినిపించేలా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభం

- జిల్లాలో 526 గ్రామ పంచాయతీలలో గెజిటెడ్, నాన్‌గెజిటెడ్ అధికారుల నియామకం

నవతెలంగాణ-కామారెడ్డి/పిట్లం/మద్నూర్/లింగంపేట్

సర్పంచుల కాలపరిమితి జనవరి 31తో ముగిసిపోవడంతో, ప్రత్యేక అధికారుల పాలన ఫిబ్రవరి 1 నుంచి ప్రారంభమైంది. ప్రభుత్వం ప్రత్యేక అధికారులుగా గెజిటెడ్, నాన్‌గెజిటెడ్ అధికారులను నియమించింది. ఇందులో పంచాయతీరాజ్, మండల పరిషత్, రెవెన్యూ, ఇరిగేషన్, మిషన్ భగీరథ, వ్యవసాయ, ఉపాధిహామీ, మిషన్ భగీరథ గ్రిడ్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, పశువైద్యశాఖ, ఐకెపి, ఐసిడిఎస్, ఉద్యానవన శాఖ, విద్య తదితర శాఖల నుంచి అధికారులను వివిధ గ్రామాల ప్రత్యేకాధికారులు నియమించారు.

గ్రామ పంచాయతీల స్పెషల్ ఆఫీసర్లు వీరే..

పిట్లం : గ్రామ పంచాయతీల పాలకవర్గం పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్ల వ్యవస్థకు గురువారం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా మండలంలోని పిట్లం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌గా ఎంపీడీవో వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టారు. చిన్నకొడప్‌గల్‌కు డిప్యూటీ తహసీల్దార్ నరేష్ నియమితులయ్యారు. చిల్లర్గికి ఏఆర్‌ఐ శీతల్, తిమ్మానగర్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవళిక, అన్నారం వెటర్నరీ డాక్టర్ సంతోష్, రాంపూర్ (కలాన్) ఎంపిఓ బ్రహ్మం, గోద్మేగావ్ హార్టికల్చర్ హెచ్‌ఈఓ ఏక్ నాథం, కారేగావ్ ఐకెపి ఏపిఎం శిరీష, మద్దెల్ చెరువు మండల విద్యాధికారి దేవిసింగ్‌తో పాటు తదితర గ్రామాలకు మండల ప్రత్యేకాధికారులను నియమించారు.

గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా బండివార్ విజయ్..

మద్నూర్ : సర్పంచుల పదవీకాలం జనవరి 31తో ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలన తీసుకువచ్చింది. అందులో భాగంగా మండల కేంద్ర మద్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా పశువైద్య డాక్టర్ బండివార్ విజయ్‌ను నియమించారు. ప్రత్యేక అధికారిగా మద్నూర్ జిపిలో బాధ్యతలు చేపట్టగా ఆయనకు గ్రామ కార్యదర్శి సందీప్‌కుమార్, పంచాయతీ కార్యాలయ అధికారులు, సిబ్బంది కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సందీప్, జూనియర్ అసిస్టెంట్ చంద్ర కాంత్, బిల్ కలెక్టర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రత్యేక అధికారుల పాలన..

లింగంపేట్ : సర్పంచుల పదవీకాలం పూర్తికావడంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామ పంచాయతీలో శుక్రవారం నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుందని ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. లింగంపేట్ మేజర్ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా తహసీల్దార్ సుధాకర్, శెట్టిపల్లి సంగారెడ్డి ప్రత్యేక అధికారి ఎంపీడీవో మల్లికార్జున్ రెడ్డి, బోనాల్ ఏపీఎం శ్రీనివాస్, పోల్కంపేట్ ఎంపీఓ ప్రభాకర్‌చారి, భవానీపేట్ డిప్యూటీ తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్, కోర్పోల్ రాకేష్, ఆయా శాఖలకు చెందిన అధికారులను గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్టు వివరించారు.

మున్సిపల్ కమిషనర్‌కు కార్మికుల సమ్మె నోటీసు

నవతెలంగాణ-బోధన్

ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మెలో భాగంగా గురువారం మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కమిషనర్ ఖమర్ అహ్మద్‌కు సమ్మె నోటీసును అందజేశారు. బోధన్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు/ఔట్‌సోర్సింగ్ కార్మికులందరూ పాల్గొంటున్నారని తెలియజేస్తూ మున్సిపల్ కమిషనర్‌కు మున్సిపల్ కార్మిక సంఘాల (జేఏసీ) ప్రతినిధులు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్



వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

కార్మిక సంఘాల (జేఏసీ) నాయకులు బి.మల్లేష్ (ఐఎఫ్టీయూ), జే.శంకర్‌గౌడ్ (సీఐటీయూ) మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక సంఘాలు, వివిధ రంగాల ఉద్యోగ సంఘాలు అఖిలభారత ఫెడరేషన్లు, సంయుక్త కిసాన్ మోర్చా ఫిబ్రవరి 16న అఖిల భారత స్థాయిలో సమ్మెతో పాటు గ్రామీణ భారత్ బంద్ పాటించాలని నిర్ణయించిందని తెలిపారు. అందులో భాగంగా బోధన్ మున్సిపల్ కార్మికులు సమ్మెలో పాల్గొననున్న నేపథ్యంలో ఈ సమ్మె నోటీసు అందజేసినట్టు వివరించారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా గ్రంథాలయంలో గురువారం సమాచార హక్కు చట్టం 2005పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కామారెడ్డి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వి.రమేష్, రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఎ.సలీం, రాష్ట్ర ముఖ్య సలహాదారులు డాక్టర్ పుట్ట మల్లికార్జున్, ప్రముఖ న్యాయవాది ఖ్యాతం సిద్ధిరాములు పాల్గొన్నారు. సమాచార హక్కు చట్టం 2005 ప్రచారానికై ప్రజలలో చైతన్యం తీసుకొస్తున్న యాక్టివిస్టులను ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వి.రమేష్ అభినందిస్తూ ప్రశంసపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది ఖ్యాతం సిద్ధిరాములు మాట్లాడుతూ.. సివిల్, క్రిమినల్ కేసుల గురించి విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం డాక్టర్ పుట్ట మల్లికార్జున్ పాటలతో అలరించారు. అలాగే రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఎ.సలీం, జోనల్ కార్యదర్శి పరంకుశం నరసయ్య సమాచార హక్కు చట్టం గురించి వివరించారు. కార్యక్రమంలో జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్‌కుమార్, సమాచార హక్కు చట్టం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వి.భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఇంతియాజ్, ప్రతినిధులు చాకలి గంగయ్య, డైరీ లింగం, అన్వర్ గౌరీ, లింగమయ్య, గ్రంథాలయ కార్యదర్శి డి.బుగ్గారెడ్డి, న్యాయవాది నరసింహాచారి, గ్రంథాలయానికి వచ్చిన పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పనులను పకడ్బందీగా చేపట్టాలి

నవతెలంగాణ-వర్ని

సర్పంచ్ పాలన పూర్తికావటంతో ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రత్యేకాధికారులు పనులను పకడ్బందీగా చేపట్టాలని ఉన్నతాధికారులు సూచించారు. గురువారం వర్ని, చందూర్, మోస్రా, రుద్రూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయాలలో స్పెషల్ అధికారులతో ఎంపీవోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలుశాఖల నుంచి గ్రామ పంచాయతీలకు అధికారులుగా కొనసాగే వారికి పంచాయతీలలో జరిగే పనులపై, చేపట్టే పనులపై ఎంపీవోలు చందర్, తారాచంద్, రఫీ సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. ఒక స్పెషల్ అధికారికి రెండు చొప్పున పంచాయతీలను అప్పగించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ బషీరోద్దీన్, నీలావతి, భారతి, తహసీల్దార్ నారాయణ, సాయిలు, పలు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ధర.. ఇష్టానుసారం

- ట్రాక్టర్ ఇసుక రూ.5000, బొలెరో రూ.4000
- అడ్డూఅదుపు లేని అక్రమ ఇసుక దందా

నవతెలంగాణ-మద్నూర్



మద్నూర్, డోంగ్లి, మండలాల్లో అక్రమ ఇసుక దందాకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. ఇసుక కావాలంటే ట్రాక్టర్‌కు రూ.5000, బొలేరోకు రూ.4000 లకు చెల్లించాల్సిందే. అక్రమ ఇసుకదారులు ఇష్టం వచ్చిన ధరలతో అనుమతులు లేకుండానే మంజీరా నది నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తూ వేలాది రూపాయల సంపాదిస్తున్నారు. తెల్లవారక మునుపే ఇండ్ల ముందర ఇసుక డంపులు ఉంటున్నాయి. ఇసుక అక్రమ దందాపై అధికారుల నిఘా లేకపోవడంతో ధరలను ఇష్టానుసారంగా పెంచి ఇసుకను విక్రయిస్తున్నారు. మంజీరా నది అక్రమ ఇసుక దారులకు సొంత పట్టాగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ దందాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

క్రీడాకారిణిని సన్మానించిన ఐటీశాఖ మంత్రి

నవతెలంగాణ-జుక్కల్

తక్కడ్‌పల్లి గ్రామానికి చెందిన కిక్‌బాక్సింగ్ క్రీడాకారిణిని ప్రతిభా పాటిల్‌ను రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కేమ్రాజ్‌కల్లాలీ సర్పంచ్ రమేష్‌రావ్ దేశాయితో కలిసి గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులకు చేయూత నిచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బాలికలు క్రీడలలో రాణించడం గొప్పపరిణామమని కొనియాడారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని, ఆటలలో మంచి ప్రతిభను కనబరుస్తున్నారని వివరించారు. క్రీడలకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సహాయ సహకారాలుంటాయని తెలిపారు. తనను ఎప్పుడైనా నేరుగా వచ్చి కలువవచ్చని, సహాయం తప్పక చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తక్కడపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారిణిని సన్మానిస్తున్న మంత్రి

కష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు

- కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి ఉమాదేవి

నవతెలంగాణ-లింగంపేట్

కస్తూర్బా పాఠశాల విద్యార్థినిలు కష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని పాఠశాల ప్రత్యేక అధికారి ఉమాదేవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినీలకు పౌష్టికాహారం ఎలా పెడుతున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వంట గదిలోకి వెళ్లి గురువారం మెనూ ప్రకారం ఏ వంటలు చేశారో ఆమె పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా పదో తరగతి ఇంటర్ పరీక్షలు సమీపిస్తుండడంతో పదో తరగతి ఇంటర్ విద్యార్థులు కష్టపడి చదువుతేనే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని సూచించారు. పదో తరగతి ఇంటర్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. ఆమె వెంట ప్రిన్సిపాల్ వాసంతి, ఉపాధ్యాయురాలు విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి

పంచాయతీ పాలకవర్గానికి ఘనంగా వీడ్కోలు



సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-బాల్కొండ

పంచాయతీ పాలకవర్గం పదవి కాలం ముగియడంతో గురువారం కిసాన్ నగర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మానేటి తులసి, ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులను పలువురు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, మాజీ ఎంపీపీ మానేటి నాగభూషణం, మైనారిటీ సీనియర్ నాయకులు షేక్. రహీమోద్దీన్, విడిసి అధ్యక్షుడు పురుషోత్తం, అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌కు సన్మానం


సన్మానించిన పలువురు

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అశోక్ కుమార్‌కు గ్రామ కమిటీ అధ్వర్యంలో సన్మానం గురువారం చేశారు. ఐదు సంవత్సరాలు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపి, అందరి మన్ననలు పొందారని గ్రామస్తులు అభినందించారు. ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు. సిబ్బంది సైతం ఇలాంటి సర్పంచ్ మళ్ళీ రాడని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనిల్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షులు నరేందర్, మండల కో ఆప్షన్ మెంబర్ హైమ్మద్, గ్రామస్థులు తిరుమల నర్సా గౌడ్, దర్గల సాయిలు, గోపాల్, అబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

జీపీ పాలకవర్గానికి ఘన సన్మానం


సన్మానించిన పలువురు

నవతెలంగాణ-బాల్కొండ

పంచాయతీ పాలకవర్గం పదవి కాలం ముగియడంతో గురువారం జలాల్ పూర్ గ్రామంలో పంచాయతీ పాలకవర్గం సర్పంచ్ గడచాంద కల్పన, ఉపసర్పంచ్ లింభారెడ్డి, వార్డు సభ్యులను పలువురు ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పాటు గ్రామానికి అభివృద్ధి పథంలో నడపడంలో సహకరించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్, మోహన్ రెడ్డి, జక్క శ్రీనివాస్, వి డి సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం

- పరిశీలించిన జిల్లా ఇంటర్ విద్యాధికారి రఘురాజ్


పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఇంటర్ విద్యాధికారి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

జిల్లాలో ఇంటర్మీడియట్ జనరల్, ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయని జిల్లా ఇంటర్ విద్య అధికారి రఘు రాజ్ తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం ఈ పరీక్షలు జరుగుతాయని అన్నారు. మొత్తం మూడు స్పెల్‌లలో ఈ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. గురువారం జనరల్ మొత్తం 1,045 మంది విద్యార్థులకు గాను 1,002 మంది హాజరుకాగా 43 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు తెలిపారు. ఒకేషనల్ 1,489 మందికి గాను 1,193 మంది విద్యార్థులు హాజరు కాగా 296 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని చెప్పారు. మధ్యాహ్నం జనరల్ విద్యార్థులు 689 మందికిగాను 664 మంది హాజరుకాగా 25 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. ఒకేషనల్‌లో మొత్తం 1,372మంది విద్యార్థులకుగాను 1,170 మంది విద్యార్థులు హాజరు కాగా 202 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని చెప్పారు. ఇంటర్ విద్యాధికారి ఐదు పరీక్ష కేంద్రాలను, పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు రవికుమార్, రాజీయూదిన్ అస్లాం, దేవారం, హై పవర్ డాక్టర్ చిరంజీవి, ఫ్లైయింగ్ స్క్వాడ్ 15 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణను సమీక్షించారు.

డీఎస్సీ కంటే ముందు టెట్ నిర్వహించాలి

- రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శికి వినతి


వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోతున్న డీఎస్సీ నియామకం కంటే ముందు టెట్ రాత పరీక్ష నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర చాత్రోపాధ్యాయుల సంఘం, పిడిఎస్‌యూ విద్యార్థి సంఘంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి బి. వెంకటేశంకు, పాఠశాల విద్య కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చాత్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, నిజామాబాద్ డైట్ కళాశాల పిడిఎస్‌యూ అధ్యక్షులు జే. తరుణ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ నియామకం చేపట్టేకంటే ముందు మొదటగా టెట్ పరీక్ష నిర్వహణ చేపట్టాలని కోరారు. దానివల్ల చాలామంది నిరుద్యోగులకు డీఎస్సీ రాసుకునే అవకాశాన్ని కల్పించినట్లు అవుతుందని తెలిపారు. టెట్ పరీక్ష నిర్వహిస్తే, ఎవరైతే ఇప్పుడు చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు, నిరుద్యోగులకు అవకాశం కల్పించినట్లు అవుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర అధికారులను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పిడిఎస్‌యూ నిజామాబాద్ డైట్ కళాశాల ప్రధాన కార్యదర్శి ఏ. అరవింద్, సహాయ కార్యదర్శి మహేష్, రాష్ట్ర చాత్రోపాధ్యాయుల సంఘం సహాయ కార్యదర్శి సాయి తేజ, జేశన్, ప్రశాంత్, సద్విక్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రక్త పరీక్షలు


విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నవతెలంగాణ-భీంగల్

పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 8 ,9, 10 తరగతుల విద్యార్థులకు ఆర్‌బిఎస్‌కే టీం, ఆశా వర్కర్లు రక్తంలోని హిమోగ్లోబిన్ పరీక్షలను గురువారం నిర్వహించారు. విద్యార్థులకు రక్తంలో హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉండటం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. కనుక పౌష్టికమైన ఆహారాన్ని తీసుకోవాలని ఎం ఈ ఓ స్వామి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘువస్, లింబాద్రి, వాసుదేవ్ తదితరులు ఉన్నారు.

జంతువులకు ఎలాంటి హాని చేయొద్దు..

- రేంజ్ అధికారి రవి మోహన్ భట్
- చిరుతపులి దాడిలో గాయపడ్డ వారికి నష్ట పరిహారం అందజేత



చెక్కు అందజేస్తున్న రేంజ్ అధికారి రవి మోహన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

అడవిలో ఉండే జంతువులకు ఎలాంటి హాని చేయొద్దని, ఎప్పుడైనా ఏదైనా జంతువు సంచరిస్తున్నట్లు కనబడిన వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందజేయాలని, ఇందల్ వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి మోహన్ భట్ అన్నారు. గురువారం ఇందల్ వాయి రేంజ్ కార్యాలయంలో చిరుత పులి దాడిలో గాయపడ్డ వారికి నష్ట పరిహారం చెక్కులను అందజేశారు. రేంజ్ అధికారి రవి మోహన్ భట్ సిబ్బందితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెంపుడు జంతువులను అడవి జంతువులు చంపినట్లయితే, అడవి జంతువులపై వీష ప్రయోగం, చంపడం నేరమని, అలా చేస్తే అటవీ శాఖ అధికారులకు వెంటనే సమాచారం అందించాలన్నారు. చిరుతల దాడిలో మృత్యువాత పడ్డ గాయపడ్డ పెంపుడు జంతువులకు అటవీశాఖ బాధితులకు నష్టపరిహారం చెల్లిస్తుందని తెలిపారు. అనంతరం ఇందల్ వాయి మండలంలోని మీ కెనాయక్ తాండకు చెందిన సక్కుబాయికి చెందిన పశువు చిరుత పులి దాడిలో మృతి చెందడంతో 40వేల రూపాయల చెక్కును, చంద్రయాన్ పల్లి గ్రామానికి చెందిన పుర్రెపాయిలు చిరుతపులి దాడిలో గొర్రె మృతి చెందాడంతో రూ. 7,500, డిచ్ పల్లి మండలం లోని దర్మారం బీ కి చెందిన జందాని నాగేశ్వర్ రావు ఆవుదూడ చిరుత పులి దాడిలో మృత్యువాత పడటంతో 30వేలు, ఇందల్ వాయి మండలంలోని సంస్థాన్ సిర్నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రాంసాగర్ తండా కు చెందిన లాకావత్ సుధాకర్ గెడెదూడ గాయపడంతో 20 వేల రూపాయల చెక్కు లను అందజేశారు. కార్యక్రమం లో డిప్యూటీ రేంజ్ అధికారి ఎ శ్రీనివాస్, యానంపల్లి, అమ్సన్ పల్లి, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు పి బాపు రావు,డి అనంద్ రాథోడ్, తిర్మన్ పల్లి, సిర్నపల్లి, చంద్రయాన్ పల్లి,మదన్ పల్లి ఫారెస్ట్ బీట్ అధికారులు ఎస్ రాకేష్,ఎస్ అర్చన,ఎస్ పవన్ కుమార్, సాయి దీప్తి పాల్గొన్నారు.

పంచాయతీ పాలకవర్గ సభ్యులకు వీడ్కోలు



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హస కొత్తుర్ గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఐదు సంవత్సరాల పదవీకాలం ముగియడంతో గురువారం వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, గ్రామ అభివృద్ధి కమిటీ, కార్యవర్గ సభ్యులు గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులందరినీ శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఏనుగు పద్మ రాజేశ్వర్ మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి, మండల స్థాయి, జాతీయ అవార్డులు రావడానికి సహకరించిన సిబ్బందికి, పాలకవర్గం సభ్యులకు, గ్రామస్థులకు, గ్రామ, మండల స్థాయి అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. పని చెప్పే విషయంలో గాని సరియైన సమయంలో ఎవరినయినా మందలించి ఉంటే మనస్పూర్తిగా క్షమించాలని పంచాయతీ సిబ్బందిని కోరారు. గ్రామంలో పారిశుధ్యం విషయంలో, పరిపాలన సౌలభ్యం అందించడంలో జవాబుదారీగా ఉండాలనే సిబ్బందిపై కోప్పడమే గాని ఎవరిపై తనకు కోపం ద్వేషం లేదన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, పంచాయతి సెక్రటరీ నర్సయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రజినీకాంత్, కార్యవర్గం సభ్యులు, వార్డ్ సభ్యులు ఆనంద్, శ్రవణ్, శ్రీహరి, పుష్ప, మాధురి, లావణ్య, సరిత, లక్ష్మీ శాంత, సుమలత, కరోబర్ రమణ, భారత్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచుల సేవలు ఎనలేనివి


సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రజా సేవ చాలా సంతృప్తి ఇచ్చిందని , పుట్టిన గడ్డకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని మండలంలోని మంథని సర్పంచ్ పుట్టింటి లింభారెడ్డి అన్నారు. గ్రామ వీడిసి, పంచాయతీ పాలకవర్గం ,గ్రామ యువకులు సర్పంచుకు, వార్డు సభ్యులకు గురువారం అభినందన సభ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. కోట్ల నిధులు గ్రామానికి తీసుకువచ్చి బై పాస్ రోడ్, రంగనాయక స్వామి గుట్ట చుట్టూ రోడ్డు, శ్మశాన వాటిక అభివృద్ధి, చెట్ల పెంపకం, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి నిధులు , మహిళా సంఘ భవనం నిర్మాణం లాంటి అనేక పనులు పూర్తి చేయడంలో సర్పంచ్ కృషి ఎంతో ఉందని జడ్పిటిసి సంతోష్ లింభారెడ్డి సేవలను కొనియాడారు. పంచాయతీ సెక్రటరీ భార్గవి, అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు మహిళా సంఘం సభ్యులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి కార్యక్రమంలో గ్రామ విడిసి అధ్యక్షులు శ్రావణ్ , పెద్ద గణేష్ , కోకిల నాగరాజు, మహిపాల్, రోహిత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వార్డు సభ్యుల సేవలు అభినందనీయం

- సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ


వార్డుసభ్యులు, కార్యదర్శిని సన్మానిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

సర్పంచ్ , పంచాయతీ పాలకవర్గం సభ్యుల పదవి విరమణ మహోత్సవ కార్యక్రమాన్ని ఇందల్ వాయి మండలంలోని మల్లాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ వార్డు సభ్యులకు, పంచాయతీ కార్యదర్శుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజజ ప్రభుత్వం నుండి నిధుల మంజూరులో జాప్యం జరిగిన తమ సొంత నిధులతో గ్రామాన్ని అభి వృద్ధి చేశారన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, మంచినీటి వసతులు, వైకుంఠ ధామం, డంపింగ్ యార్డు నిర్మాణం, హరితహారం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వ హించామని తెలిపారు. కరోనా వంటి విపత్తు వచ్చిన తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తమ విధులను నిర్వహించారని కొనియాడారు. అనంతరం గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు అందరూ కలిసి సర్పంచ్ లోలం సత్యనారాయణను సన్మానించి అయిన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, కార్యదర్శి అనుష తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లు అందించిన సేవలు అభినందనీయం


సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-మెండోర

సర్పంచులు అందించిన సేవలు అభినందనీయమని మండల ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. సర్పంచుల పదవీకాలం ముగిసిన సంధర్బంగా డిసిసిబి డైరెక్టర్ అధ్యక్షతన ప్రజాప్రతినిధులు వారిని సన్మానించారు. ఎంపిపి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయం లో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలకు సేవలు అందించడానికి పదవులు ముఖ్యం కాదని పేర్కొన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండి గ్రామస్తులకు సేవలు అందించడం అభినందనీయం అని కొనియాడారు. అనంతరం ఎంపిపి, వైస్ ఎంపిపి లు మండల ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో సర్పంచ్ లను శాలువాలతో సన్మానం చేసి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ నాగాంపెట్.శేఖర్ రెడ్డి, ఎంపిపి బురుకల.సుకన్య కమలాకర్, వైస్ ఎంపిపి పడాల.సరస్వతి రవీందర్ గౌడ్, జడ్పీటిసి తలారి గంగాధర్, ఎంపిడిఒ శ్రీనివాస్, కో-ఆప్షన్ మెంబర్ బాబ, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ సెక్రెటరీలు పాల్గొన్నారు.

నాలేశ్వర్ సర్పంచ్, ఉపసర్పంచ్‌కు సత్కారం



నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని నాలేశ్వర్ గ్రామ సర్పంచ్ సరీన్, ఉపసర్పంచ్ లక్ష్మన్ లకు గ్రామ మహిళా సంఘం వద్ద గురువారం శాలువాలతో సత్కరించారు. తమపై అభిమానంతో సన్మానించిన మహిళలకు సర్పంచ్ సరీన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అన్ని సంఘాల మహిళలు పాల్గొన్నారు.

సర్పంచులకు ఘనంగా వీడ్కోలు



నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని సంతోష్ నగర్ తండా సర్పంచ్‌గా గూగులోత్ ఎంజీ నాయక్ ఎన్నికైనప్పటి నుండి గ్రామంలో అనేక అభివృద్ధి పనులను చేశారని సెక్రెటరీ సంగేం అనూష, వార్డు సభ్యులు తదితరులు ఆయనను సన్మానించారు. సర్పంచ్ మాట్లాడుతూ.. సర్పంచ్‌గా ఎన్నుకొని అవకాశం కల్పించినందుకు ప్రజలకు రుణపడి ఉన్నానని చెప్పారు.

గొర్రె, మేక బహుమతి, గొంగడితో సన్మానం

- గొర్రెలు, మేకల పెంపకం దారుల ఆధ్వర్యంలో..



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని అర్గుల్ తాజా మాజీ గ్రామ సర్పంచ్ గొర్తపద్మ ఉప సర్పంచ్ గొర్త రాజేందర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దీన్ దయాల్ పంచాయతీ అవార్డులలో క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతీగా రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చారని పలువురు అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి నిత్యం సేవ చేసినందుకుగాను అర్గుల్ గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘ సభ్యులు గొర్రె, మేక పిల్లలను బహుమతిగా ఇచ్చి గొంగడితో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సభ్యులు బాజన్న జైలు, ముత్తెన్న, చిన్నారెడ్డి, నందు యాదవ్, చంద్రయ్య, పోతన్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పాలకవర్గానికి సన్మానం


సన్మానించిన అధికారులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని కేసుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ పాలకవర్గానికి గ్రామస్థాయి అధికారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కేశ్‌పల్లి గ్రామపంచాయతీ పదవి కాలం(02-02-2019 నుండి 01-02-2024న పూర్తవుతున్న సందర్భంగా సర్పంచ్ మైదం మహేశ్వర్, ఉప సర్పంచ్ మోత్కూరు భాస్కర్ గౌడ్, ఎంపిటిసి మున్నూరు గంగాధర్, పాలకవర్గ సభ్యులు, కోఆప్షన్ మెంబర్ గార్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డి. శ్రీధర్, జడ్పిహెచ్ఎస్ హెచ్ఎం రవీందర్ రావు , ఎంపీపీ ఎస్ హెచ్ఎంశ్రీనివాస్, వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ వినయ్ సాగర్ , కారోబార్ కె. గంగ సాయిలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సహకారం మరువలేనిది

- సర్పంచ్ సక్కరం అశోక్


సన్మానం పొందిన పాలకవర్గం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

గ్రామాన్ని అభివృద్ధి చేసే విషయంలో ప్రజలు అందించిన సహకారం మరువలేనిదని సర్పంచ్ సక్కరం అశోక్ అన్నారు. గురువారం బషీరాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రస్తుత పాలక వర్గానికి వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సక్కారం అశోక్, ఉప సర్పంచ్ కస్తూరి విక్రమ్, వార్డు సభ్యులను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పదవి కాలంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేశామన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు కూడా తమ సహాయ సహకారాలు అందించి సహకరించారని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యురాలు తోట జ్యోతి, వార్డు సభ్యులు నీలిమ, గిరిజ, శారద, లావణ్య, ఇందుమతి, ఎర్రవ్వ, విజయ, పోషన్న, శ్యామ్, గణేష్, సాగర్, అంగన్వాడీ టీచర్లు, సీసీ భాగ్యలక్ష్మి, విఓఏ లు, ఆశ వర్కర్లు, మహిళ సంఘం నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు. నారాయణ, రమేష్, బైకాని మహేష్, బందెల . రాజు ,శ్రీనివాస్, సురేష్, గ్రామ పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్, ఉపసర్పంచ్‌కు సన్మానం


సర్పంచ్, ఉపసర్పంచ్‌లను సన్మానించిన పలువురు

నవతెలంగాణ-మోపాల్

మంచిప్ప గ్రామపంచాయతీలో గురువారంతో సర్పంచి ఉపసర్పంచ్ తో పాటు వార్డు మెంబర్ల పదవీకాలం ముగిసిన సందర్భంగా వారికి మండల కో ఆప్షన్ అజీమ్, పంచాయతీ సెక్రటరీ శ్యామ్ శాలువాలతో సన్మానించారు. ఈ ఐదు సంవత్సరాలు మంచిప్ప గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపినందుకు గ్రామపంచాయతీ పాలకవర్గంను సత్కరించారు. సర్పంచ్ సిద్దార్థ గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులందరికీ శాలువాలతో సన్మానించి వారి సేవలకు కానుకలు అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ జగదీష్, యువకులు, గ్రామ ప్రజలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

వీడ్కోలు సమావేశం



నవతెలంగాణ-సిరికొండ

మండల కేంద్రంలోని సర్పంచ్ పదవికాలం పూర్తి అయిన సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ సంగీత రాజేందర్ ఆధ్వర్యంలో జ్ఞాపిక అందజేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఎంపీపీ మాట్లాడుతూ అయిదు సంవత్సరాలు ప్రజా సేవలో ఎన్నో అవకాశాలు వదులుకొని ప్రజల కోసం అహర్నిశలు పని చేసిన సర్పంచ్‌లు భవిష్యత్‌లో మరిన్ని పదవులు పొందాలని ప్రజా సేవ లో ఉండాలని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తోట రాజన్న, ఎంపీడీఓ లక్ష్మి ప్రసాద్, సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, సూపరింటెండెంట్ లక్ష్మిపతి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌కు సన్మానం


సర్పంచ్‌ను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-నందిపేట్

చింరాజ్ పల్లి సర్పంచ్ తోట గణేష్‌ను ఆయన స్నేహితుడు బినోల సొసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు, నాళేశ్వర్ సర్పంచ్ ద్యాగ సరీన్, ఉప సర్పంచ్ బాగాజీతో కలిసి గురువారం సన్మానించారు. గ్రామంలో గణేష్ చేసిన మంచి పనులను కొనియాడారు. ఆయన వెంట లక్ష్మణ్,రమేష్ ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
శుక్రవారం | ఫిబ్రవరి 02, 2024 | www.navatelangana.com

తెలంగాణ ఏఐసిసి ఇన్చార్జిని కలిసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)

తెలంగాణ రాష్ట్ర ఏఐసీసీ ఇంఛార్జి దీపాదాస్ మున్షిని ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కలిశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు కచ్చితంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఇప్పటికే రెండు గ్యారెంటీలు అమలు చేయడం జరిగిందని ఆమె అన్నారు. మరో నాలుగు గ్యారెంటీలు కచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు. జహీరాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని, ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని ఆమె సూచించారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునికి సన్మానం

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని వండ్రికల్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో గత 13 సంవత్సరాల నుంచి గణిత ఉపాధ్యాయునిగా పనిచేసి పేద విద్యార్థులకు విద్యాబుద్ధులు అందించిన ఉప్పు వెంకట్ గత సెప్టెంబర్‌లో జరిగిన బదిలీల్లో కామారెడ్డి ఉన్నత పాఠశాలకు వెళ్లారు. కాగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ పంచాయతీ, ఎస్ఎంసీ సభ్యులందరూ కలిసి ఘనంగా సన్మానించారు. వెంకట్ వారి జ్ఞాపకంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజన ప్లేట్లను వితరణ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సేవ్లా, ప్రధానోపాధ్యాయులు దాస్, ఉపాధ్యాయులు పరుశరామ్, షాహిన్ సుల్తానా, మారుతిరావు, రామానుజన్, విజయ్, ఉప సర్పంచ్, మానవ, రవి, ఎస్ఎంసీ చైర్మన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఎస్ఎంసీ సభ్యులు



జుక్కల్: సర్పంచ్‌లకు సన్మానం



పొతంగల్: మాట్లాడుతున్న దృశ్యం



రెంజల్‌లో...



రాజంపేట్‌లో...

సహకరించినందుకు కృతజ్ఞతలు

- పలువురు సర్పంచ్‌ల వెల్లడి
- వారి పదవీకాలం ముగియడంతో ఘనంగా సన్మానాలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

గ్రామాభివృద్ధిలో తమకు గత ఐదేండ్లు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలుపుతున్న సర్పంచ్‌లు, వార్డుమెంబర్లు తెలిపారు. సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గురువారం ఆయా గ్రామాల్లో పంచాయతీ పాలకవర్గాలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు, వార్డుమెంబర్లు ఈ ఐదేండ్లలో చేసిన అభివృద్ధిని తెలిపారు. తమకు సహకరించిన వారిని గుర్తుచేసుకున్నారు.

జుక్కల్ : మండలంలోని 30 గ్రామ పంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగుస్తుల నేపథ్యంలో గురువారం ఎంపిపి యశోదా అధ్యక్షతన ఎంపిడివో నరేష్, ఎంపివో యాదగిరి అధ్వర్యంలో సర్పంచులకు సన్మానించారు. ఎంపిడివో తానే స్వయంగా చొరవ తీసుకుని ఎంపిడివో కార్యాలయ సమావేశ హాలులో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మొదటగా సర్పంచులకు కార్యాలయ సిబ్బంది సర్పంచులందరినీ సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఉమాకాంత్ దేశాయి, విండో చైర్మెన్ శివానంద్, ఎంపిడివో నరేష్, ఎంపివో యాదగిరి, సీనియర్ అసిస్టెంట్ రంజిత్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ శ్రావణ్, గంగాధర్, మారుతీపటేల్, వివిధ పార్టీల నాయకులు, మాజీ సర్పంచులు రాములు, సాయులు, సంజీవ్ పాటిల్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

సాలంపాడ్ సర్పంచ్‌కు ఘన సన్మానం

బోధన్ : సాలూర మండలంలోని సాలంపాడ్ సర్పంచ్ వై.పుష్పా నర్సిరెడ్డికి గ్రామస్తులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుష్ప మాట్లాడుతూ గత 5 సంవత్సరాల కాలంలో గ్రామస్తుల సహకారంతో గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసినట్టు తెలిపారు. గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేసి నిరంతరం పచ్చదనంగా ఉండడానికి తన వంతు కృషి చేసినట్లు తెలిపారు. అలాగే గ్రామంలో వైకుంఠధామం, సీసీ రోడ్లు, మురికి కాలువలు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం హయాంలో ప్రభుత్వం గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంతో సాధ్యమైనంత వరకు గ్రామాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అనంతరం గ్రామస్తులు పంచాయతీ పాలకవర్గ సభ్యులను సర్పంచ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకట్రావు, కుమ్మన్ పల్లి సర్పంచ్ గంగాధర్, తూము రవి, పంచాయతీ కార్యదర్శి హరిత తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌కు సన్మానం

పొతంగల్ : మండల కేంద్రంలో సర్పంచ్ వర్ని శంకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శంకర్ పటేల్, వైస్ ఎంపీపీ గంగాధర్ పటేల్, ఆర్టీడీ ఈవో గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సహకరించిన వారికి ధన్యవాదాలు

రెంజల్: గత ఐదేళ్ల కిందట తాను సర్పంచ్‌గా గెలిపించిన ప్రజలు, గ్రామాభివృద్ధికి సహకరించిన కార్యవర్గ సభ్యులకు దూపల్లి సర్పంచ్ శనిగరం సాయిరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. గురువారం దూపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో పాలకవర్గ సభ్యులకు కార్యదర్శి సిహెచ్ సాయిలు ఆధ్వర్యంలో పూలమాలలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు షేక్ మహబూబ్, లలితా, లక్ష్మి, గోగు దేవదాస్, పి.లత, కూనేపల్లి లావణ్య, కర్రె అంజయ్య, సుంచుల గంగామణి, సంగం సాయికుమార్, సంగం సత్యవాణి, గోగు మోహన్, మారబోయిన సుమలత, ఎంపీటీసీ మొగులాబాయి, గ్రామ కార్యదర్శి సిహెచ్ సాయిలు, కారోబార్ కిరణ్‌రెడ్డి, ఆరోగ్య కార్యకర్త, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సాటాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గానికి సన్మానం..

రెంజల్ : జనవరి 31న సర్పంచుల పదవీకాలం పూర్తి కావడంతో గురువారం సర్పంచ్ ఏకార్‌పాషా, పాలకవర్గ సభ్యులకు కార్యదర్శి మహబూబ్ అలీ పూలమాలలను వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడిఓ శంకర్, ఎంపీఓ గౌస్‌ఉద్దీన్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లతా సాయిలు, పాలకవర్గ సభ్యులు కంఠం గంగారాం, శ్రీకాంత్, గుర్రాల సంతోష్, కాజా ఖురేషి, ఇర్ఫానా బేగం, పల్లెపు సత్తెమ్మ, అంకం పోసాని, తాహెరా బేగం, లంబాడి హన్ను, ఎండి జమీర్, గుర్రాల గంగామణి, షేక్ హైమద్, కోఆప్షన్ సభ్యులు రాణి చంద్రశేఖర్, జమున బి, గ్రామ కార్యదర్శి మహబూబ్ అలీ, కారోబార్ మంగురాం, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి సర్పంచులు..

రాజంపేట్ : గ్రామాల అభివృద్ధికి సర్పంచులు ఎంతగానో కృషి చేశారని ఎంపీపీ లింగాల స్వరూప అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ఐదు సంవత్సరాలుగా గ్రామాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసినటువంటి సర్పంచులను ఆమె శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలలో ప్రతి ఒక్క గ్రామం చాలా అభివృద్ధి చెందిందని గ్రామాలు అభివృద్ధి చెందడానికి ఎంతగానో కృషి చేసిన సర్పంచులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జడ్పీటీసీ హనుమాన్లు మాట్లాడుతూ.. ప్రతి సర్పంచ్ వారి పదవీకాలంలో వారు ప్రభుత్వ సూచనలు సక్రమంగా వినియోగించుకుని గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనిల్, ఎంపీడీవో బాలకిషన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచుల పదవీ కాలమంతా నిత్యం పోరాటమే..

రామారెడ్డి : సర్పంచులు ప్రమాణ స్వీకారం చేసిన నుంచి పదవీకాలం పూర్తయ్యేంతవరకు సమస్యలపై నిత్యం పోరాటమేనని, అనేక ఇబ్బందులతో గ్రామాల అభివృద్ధికి బాటలు వేశామని మండలంలోని పలువురు సర్పంచులు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐదు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సర్పంచుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దశరథ్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు ప్రజాసేవలో సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరినీ కలుపుకొనిపోయే మనస్తత్వాన్ని నేర్చుకోవాలని, గౌరవం ఇచ్చిపుచ్చుకునేలా ఉండాలని సూచించారు. జెడ్పిటిసి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. సర్పంచులుగా భార్యల స్థానంలో భర్తలను జిరాక్సులు అంటున్నారని పలువురు సర్పంచులు అభిప్రాయం వ్యక్తం చేయగా, రాజకీయంలో భార్యకు భర్త అండగా ఉండటం తప్పు కాదని, దరఖాస్తులు చేసుకుంటే జిరాక్స్‌తో దరఖాస్తు చేసుకొని, ఒరిజినల్‌తో పనిఅవుతుందని సభలో హాస్యాన్ని పండించారు. పలువురు సర్పంచులు మాట్లాడుతూ.. పదవీకాలంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నామని, గ్రామ అభివృద్ధిలో సమస్యల పరిష్కారానికి ఎంతో కష్టపడ్డామని అన్నారు. ఎంపీడీవో సవిత మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీకి సంబంధించి ఎలాంటి పెండింగ్ బిల్లులు ఉన్న సంబంధిత గ్రామపంచాయతీ సెక్రటరీ అందించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవీందర్రావు, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు బొమ్మిడి రాంరెడ్డి, రిటైర్డ్ ఎండిఓ విజయ్ కుమార్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



రామారెడ్డి: పలువురు సర్పంచ్‌లకు సన్మానం

కెప్టెన్ కరుణాకర్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-బోధన్

బోధన్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కెప్టెన్ కరుణాకర్‌రెడ్డి తండ్రి భూమారెడ్డి ఇటీవల మృతి చెందడంతో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి గురువారం కెప్టెన్ కరుణాకర్‌రెడ్డిని పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తాహెర్‌బిన్ హందాన్ ఉన్నారు.

పిట్లం పంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌గా వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్ర మేజర్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌గా ఎంపీడీవో వెంకటేశ్వర్లు చార్జి తీసుకున్నారు. గురువారం గ్రామపంచాయతీ పాలకవర్గం పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకవర్గం పదవీ విరమణ కాలం ముగియడంతో మాజీ సర్పంచ్ జొన్న విజయలక్ష్మి నుంచి స్పెషల్ ఆఫీసర్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది గతంలో ప్రజాప్రతినిధులకు సహకరించినట్లు తమకు సహకరించి నట్లయితే పంచాయతీని అభివృద్ధి బాటలో పయనించే విధంగా చర్యలు చేపట్టేందుకు అవకాశముంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇబ్రహీం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, బీఆర్ఎస్ నాయకులు నర్సాగౌడ్, వార్డు మెంబర్ బొడ్ల రాజు, వార్డు మెంబర్ గాండ్ల సత్యం, వార్డ్ మెంబర్లు, ఎంపిఓ బ్రహ్మం, కార్యదర్శి యాదగిరి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని గౌరారం, మేడిపల్లి గ్రామాల పరిధిలోని వరి, మొక్కజొన్న పంటలను మండల వ్యవసాయాధికారి నరేష్ గురువారం పరిశీలించారు. ప్రస్తుతం వరిలో కాండం తొలుచు పురుగు, ఆకుచుట్టు పురుగు ఉన్నట్లు గమనించారు. కార్యక్రమంలో ఏఈఓలు దీక్షిత్, జ్యోష్ణ, రైతులు పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారుల నియామకం



బాధ్యతలు స్వీకరిస్తున్న అధికారి

నవతెలంగాణ-దోమకొండ

సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో దోమకొండ మండలంలోని పది గ్రామాలకు ప్రత్యేకాధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని దోమకొండ గ్రామానికి ప్రత్యేకాధికారిగా ఎంపీడీవో చిన్నారెడ్డి, ముత్యంపెట్ గ్రామానికి తహసీల్దార్ సంజయ్‌రావు, సంగమేశ్వర్ గ్రామానికి ఎంపీఓ తిరుపతిరెడ్డి, అంబారిపెట్ గ్రామానికి ఏవో పవన్, అంచనూర్ గ్రామానికి ఏఈ మీనా, గొట్టిముకుల గ్రామానికి ఏఈ సురేందర్‌రెడ్డి, సీతారాంపల్లి గ్రామానికి సూపరింటెండెంట్ కె.ఎస్. యుగంధర్, లింగుపల్లి గ్రామానికి ఏఈ బాలకృష్ణ, చింతమాన్‌పల్లి గ్రామానికి డిటి రేఖ, శేరి బీబీపెట్ గ్రామానికి సీనియర్ అసిస్టెంట్ మాణిక్‌రావు ప్రత్యేకాధికారులుగా నియమితులయ్యారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-గాంధారి/సదాశివనగర్

మండలంలోని రామలక్ష్మణపల్లి గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సిద్ధు తల్లి అనారోగ్యంతో ఇటీవలే మరణించడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఆ కార్యకర్త ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ సభ్యులు తనాజీరావు, ఎంపీపీ రాధ బలరాం, గాంధారి సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, కరక్‌వాడి సర్పంచ్ చందర్‌రావు, నాయకులు శివాజీరావు, శ్రీనునాయక్ తదితరులున్నారు.

సదాశివనగర్ : మండలంలోని లింగంపల్లి సర్పంచ్ గుండెల్లి సాయిలు ఇటీవలే మృతిచెందడంతో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ గురువారం వారి ఇంటికెళ్ళి పరామర్శించారు. ఆయన వెంట బి.ఆర్.యస్ నాయకులు జడ్పీటీసీ కమిలి నర్సింలు, ఏలేటి భూంరెడ్డి, సదాశివరెడ్డి, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, మూలిగే శంభర్ సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సిఐకి సన్మానం



నవతెలంగాణ-సదాశివనగర్

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ సీఐ సంతోష్ కుమాం గౌడ్‌ను సన్మానించారు. నూతనంగా సదాశివనగర్ సి.ఐ.గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సిఐగా పనిచేసిన ఎస్.రామన్ హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లారు. గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సదాశివనగర్ మాజీ మండలాధ్యక్షులు సేవాదళ్ జిల్లా అధ్యక్షులు లింగాగౌడ్, గాంధారి కాంగ్రెస్ పార్టీ మండల్ సీనియర్ నాయకులు బండారి పరమేశ్వర్, కామారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దెల భాగయ్య, ఎస్సీ విభాగం సదాశివనగర్ మండలాధ్యక్షులు కవీన్, ఎస్సీ సెల్ నగర్ జనరల్ సెక్రెటరీ జగ్గ బాల్‌రాజ్, గ్రామ అధ్యక్షులు చిందమ్ రాజయ్య, భూపెల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్

నవతెలంగాణ-బోధన్

రాబోయే పదవ తరగతిలో పరీక్షల కోసం విద్యార్థులకు ఇప్పటి నుంచి ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ అన్నారు. గురువారం బోధన్ పట్టణంలోని ఉపవిద్యాధికారి కార్యాలయంలో నిర్వహించిన డివిజన్ స్థాయి ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని పరీక్షలలో ఉత్తీర్ణత సాధించేలా సంసిద్ధులు చేయాలన్నారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలని సూచించారు. ఫిబ్రవరి నెలలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక పరీక్షలు, ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులకు ఏడు ప్రశ్న పత్రాలు ఉంటాయని, పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించనున్నట్టు తెలిపారు. కావున పరీక్షలు పకడ్బందీగా జరిగేలా వ్యవహరించాలని అన్నారు. 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఉన్నతి ప్రోగ్రామ్‌కు బదులుగా ప్రభుత్వం లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం తీసుకువచ్చిందని, 10వ తరగతి లక్ష్య ప్రోగ్రాంకు బదులుగా ఎస్ఎస్‌సి ప్రిపరేషన్ తీసుకువచ్చిందని వివరించారు. డ్రాప్ ఔట్ విద్యార్థులు లేకుండా ప్రధానోపాధ్యాయులు చూసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్స్ జిసిడిఓ వనిత, ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీధర్, సీఎంఓ శ్రీనివాస్, జీవన్‌తో పాటు బోధన్, వర్ని, ఎడపల్లి మండల విద్యాధికారులు నాగనాథ్, శాంతకుమారి, రామారావు, డివిజన్‌లోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం, ఇల్తెపు శంకర్, అజీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విద్యాశాఖ అధికారి

ఎన్ఎస్ఎఫ్ ఫ్యాక్టరీని ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని నడపాలి

- కార్మికులు, రైతు సంఘ నాయకులు

నవతెలంగాణ-బోధన్

బోధన్ నిజాంషుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించి నడపాలని ఫ్యాక్టరీ కార్మిక సంఘం నాయకులు, రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం బోధన్ పట్టణంలోని నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ గేటు ఎదుట నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని పూర్తిగా ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని నడపాలని డిమాండ్ చేశారు. కార్మికుల 8 సంవత్సరాల బకాయి వేతనాలు ఇప్పించి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి తక్షణమే నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని ప్రారంభించాలని అన్నారు. అలాగే కార్మికులకు రావలసిన వేతనాలు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో కార్మిక సంఘం నాయకులు ఉపేందర్, రవిశంకర్‌గౌడ్, బాలకృష్ణ, శ్రీనివాస్, రాంబాబు, ఆంజనేయులు, ఖజాశుక్రు, సాయిబాబా, రైతు నాయకులు, శివరాజ్, పాటిల్, అశోక్‌గౌడ్, శంకర్, కర్నె హన్మంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

ఎల్లారెడ్డి సిఐకి సన్మానం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)

నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్‌ను బంజారా సంఘం నాయకులు గురువారం శాలువాతో సన్మానించారు. ఎల్లారెడ్డి సిఐగా పనిచేసిన శ్రీనివాస్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో రవీందర్‌నాయక్ సీఐగా బాధ్యతలు చేపట్టారు.

కార్యక్రమంలో లంబాడి ఐక్యవేదిక యూత్ ఇన్చార్జి, కామారెడ్డి జిల్లా అనిల్ నాయక్, యువ నాయకులు మహిపాల్ నాయక్, శ్రీనునాయక్, అజ్మెర నగేష్, గణేష్, రవీందర్, గమ్య లక్ష్మణ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగో విడత నిజాంసాగర్ నీటి విడుదల

నవతెలంగాణ-నిజాంసాగర్

మండల కేంద్రంలోని నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి యాసంగి పంట సాగు కోసం నాలుగో విడత నీటిని విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్ట్ ఇంజనీర్ శివ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులందరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని ఆయన సూచించారు. నీటిని వృథాగా పోనివ్వకూడదని ఆయన తెలిపారు. ప్రతిరోజు 1600 క్యూసెక్కుల చొప్పున 10 రోజులపాటు నీటిని వదులుతామని ఆయన పేర్కొన్నారు. రైతులందరూ గమనించగలరని ఆయన సూచించారు. కాగా.. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 17.802 టీఎంసీలు కాగా ప్రస్తుతం 11.891 టీఎంసీల నీరు నిల్వ ఉందని ఆయన తెలిపారు.

స్టేట్ లెవల్ వైబ్రేషన్స్ ప్రోగ్రాం

నవతెలంగాణ-సదాశివనగర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి (మర్కల్) నందు ఈ నెల 5, 6వ తేదీలలో స్టేట్ లెవెల్ వైబ్రేషన్స్ ప్రోగ్రాం (కల్చరల్ ఫెస్ట్) ఘనంగా నిర్వహించబోతున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.వి.రాధిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన అంశా లు, సూచనలు తెలియజేశారు. ముఖ్యంగా ఈ కార్యక్రమా నికి హాజరుకాబోతున్న ముఖ్య అతిథులు, ఉన్నతాధికారుల వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వహించబోయే వివిధ రకాల సాంస్కృతిక పోటీలలో ఉండే నియమ నిబంధనల గురించి వివరించారు. ఈ రకమైన సాంస్కృతిక పోటీలు విద్యార్థుల్లో ఉన్న ప్రతిభాపాటవాలు వెలికితీయడంతో పాటు వాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.

4న గౌడ కులస్తుల సర్వసభ్య సమావేశం

- ప్రతి ఒక్కరూ హాజరుకావాలని పిలుపు



మాట్లాడుతున్న గౌడ కులస్తులు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలోనిగౌడ కులస్తుల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 4న నిర్వహించనున్నట్టు గౌడ కులస్తులు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈనెల 4న కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్‌లో గల ఎల్లమ్మ కళ్యాణ మండపంలో గౌడ కులస్తుల జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశం ఉంటుందని, ఈ సమావేశానికి జిల్లాలోని ప్రతి గౌడ బిడ్డ హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలా అర్జున్ గౌడ్, బొంబోతుల లింగాగౌడ్, పల్లె రమేష్ గౌడ్, రంగోల మురళి గౌడ్, దశ గౌడ్, రవీందర్ గౌడ్, గున్నల రామా గౌడ్, ఉగ్రవాయి నర్స గౌడ్, బండారి సాయిరాంగౌడ్, ఇందూరి సిద్ధ గౌడ్, బొంబోతుల కుమార్ గౌడ్, గరిగేనర్సాగౌడ్, చిన్న మల్లారెడ్డి రాజా గౌడ్, సిహెచ్, రామ గౌడ్ గాంధారి, ఈశ్వర్ గౌడ్, ధర్మగోని కిషన్ గౌడ్, సత్యం గౌడ్, బాలా గౌడ్, వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో శంకర్

నవతెలంగాణ-రెంజల్

గ్రామ కార్యదర్శులు గ్రామాభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శంకర్ పేర్కొన్నారు. సర్పంచుల పదవీకాలం పూర్తి కావడంతో మండలంలోని 17 గ్రామ పంచాయతీల పరిధిలో గ్రామ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లతో ప్రత్యేక సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇకనుంచి ఆయా గ్రామ పంచాయతీలు స్పెషల్ ఆఫీసర్ల సహకారంతో గ్రామ అభివృద్ధి చేపట్టనున్నట్టు వివరించారు. గ్రామాల అభివృద్ధిపై గ్రామ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఆయా గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించామని తెలిపారు.

సీఎంను కలిసిన ట్రస్మా ప్రతినిధులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ట్రస్మా రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు, నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కమిటీ సభ్యులు, అలాగే నిజామాబాద్ జిల్లా సభ్యులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై, బడ్జెట్ విషయమై వినతిపత్రాన్ని అందజేశారు. సానుకూలంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారిన తెలిపారు. కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కమిటీ బాధ్యులతోపాటు, నిజామాబాద్ నుండి జిల్లా అధ్యక్షులు జయసింహ గౌడ్ పాల్గొన్నారు.



సీఎంకు పుష్పగుచ్ఛం అందజేస్తున ట్రస్మానాయకులు

ఎమ్మెల్సీని కలిసిన యువజన సంఘం నాయకులు

నవతెలంగాణ-భీంగల్

ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను బాల్కొండ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేందర్, జిల్లా అధ్యక్షుడు మాలల మోహన్ రెడ్డి తో కలిసి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. భీంగల్ మండలంలోని రహత్ నగర్ గ్రామానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారని, దీనిని గుర్తించిన అధిష్టానం ఎమ్మెల్సీగా నియమించడం అభినందనీయమని నాగేంద్ర తెలిపారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో మండల కాంగ్రెస్ నాయకుడు వాక మహేష్ ఉన్నారు.



ఎమ్మెల్సీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

ఎమ్మెల్యే ధన్‌పాల్‌కి ఘన సత్కారం



ధన్‌పాల్ దంపతులను సన్మానిస్తున్న ఆర్యవైశ్యులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

హైదరాబాద్, కర్మాన్ ఘాట్ శ్రీ లక్ష్మి కన్వెన్షన్ లొ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అమరావది లక్ష్మీనారాయణ అధ్యక్షతన ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తాకి అభినందన సత్కార కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాష్టంలో ఆర్యవైశ్య నుండి ఏకైక ఎమ్మెల్యేగా ఇందూర్ నుండి ధన్ పాల్ గెలవడం చాలా సంతోషమని, ఈ వేదికగా వారిని సన్మానించుకోవడం గర్వాంగా ఉందని మాజీ మంత్రి టీ. జీ వెంకటేష్ అభినందించారు. అనంతరం ముఖ్య అతిధిగా పాల్గొన్న ధన్ పాల్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల్లో వెనుకపడిన వారి సంక్షేమం, అభివృద్ధి కోసం ఏ ఒక్క నాయకులు పట్టించుకోలేదని, కానీ బిజెపి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కల్పించారని తెలిపారు. గతంలో కెసిఆర్, కేటీఆర్ వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ మాటలకే పరిమితం అయిందని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. ప్రజలు నిస్వార్ధంగా పని చేసే నాయకులని కోరుకుంటున్నారని, ఇందూరులో గెలవడానికి తన తల్లిదండ్రుల పేరుతో చేస్తున్న సేవ కార్యక్రమాలవల్లేనని తెలిపారు. మేధావులు, యువకులు ప్రత్యేక్ష రాజకీయాల్లోకి వచ్చి సేవ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ రాజ్య సభ సభ్యులు గిరీష్ సంఘీ చికోటి ప్రవీణ్,జితేందర్, శర్మ గారు,కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తా, నాగోళ్ళ లక్ష్మీనారాయణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని మగ్గిడి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సమాచార హక్కు చట్టంపై 9,10 తరగతిలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది, ప్రముఖ బ్యాంకుల లీగల్ అడ్వైజర్, కేంద్ర ప్రభుత్వ నోటరీ విచ్చేసి పాఠశాల విద్యార్థులకు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు హరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు చేసిన ఇమ్మడి గోపి ముదిరాజ్



దరఖాస్తు అందజేస్తున్న ఇమ్మడి గోపి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థిగా గురువారం హైదరాబాద్‌లోని కాంగ్రెస్ భవన్‌లో ఎలక్షన్ ఇన్‌ఛార్జి శరత్‌గౌడ్‌కు దరఖాస్తు చేసినట్లు ధర్పల్లి మాజీ ఎంపీపీ, ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇమ్మడి గోపి ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఆశించే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొనడంతో నిజామాబాద్ పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్నట్లు వివరించారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెలిమెల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

బేటీ బచావోపై అవగాహన



మాట్లాడుతున్న సైకాలజిస్ట్ సునీత

నవతెలంగాణ-మోపాల్

మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధులశాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా జీవన నైపుణ్యాలు, మానసిక ఆరోగ్యం మార్గదర్శక శిక్షణ కార్యక్రమం నిజామబాద్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో గురువారం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిడబ్ల్యూఓ ఎస్‌కె.రసూల్‌బి, ఎఆర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సైకాలజిస్ట్ కే.సునీత విచ్చేసి విద్యార్థినిలకు జీవన నైపుణ్యాలు, మానసిక ఆరోగ్య పరిస్థితుల గురించి వివిధ ఆక్టివిటీస్ ద్వారా వారి స్ట్రెస్ ఎలా కంట్రోల్ చేసుకోవాలి..పరీక్ష సమయంలో నేర్చుకున్న దానిని ఎలా ప్రజెంట్ చేయాలి అనే విషయాల గురించి వివరించారు. కార్యక్రమంలో కెజిబివి ఎస్ఓ సుప్రజ, ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్స్ నందిని, జాకిర, స్వరూప డిహెచ్‌ఈడబ్లు జిల్లా మిషన్ కోఆర్డినేటర్ స్వప్న, జనరల్ స్పెషలిస్ట్ కవిత, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్స్ లిటరసీ పుష్ప, కేజీబీవీ పాఠశాల టీచర్స్, విద్యార్థినిలు 120మంది పాల్గొన్నారు.

కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన బిగాల

నవతెలంగాణ-కంఠేశ్వర్

గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అసెంబ్లీ స్పీకర్ సమక్షంలో గురువారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్‌కు చెందిన మాజీ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బిగాల

ఊపందుకున్న యాసంగి

- జోరుగా వ్యవసాయ పనులు
- దాదాపు లక్ష ఎకరాల్లో సాగు
- వరి, మొక్కజొన్న, పసుపు వేసిన రైతులు
- పంటల సేకరణలో వ్యవసాయాధికారులు



సాగుకు సిద్ధంగా ఉన్న నారుమడి

నవతెలంగాణ-ముప్కాల్

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలో యాసంగి సీజన్ వ్యవసాయ పనులు ఊపందుకుంది. బాల్కొండ, ముప్కాల్, మెండోరా, ఏర్గట్ల, కమ్మర్ పల్లి, వేల్పూర్, భీంగల్ మండలాల్లో పొలాలను రైతులు సిద్ధం చేసుకొని పంటల సాగు చేస్తున్నారు. నియోజకవర్గంలో అత్యధికంగా వరి, పసుపు, మొక్కజొన్న పంటలను రైతులు సాగు చేస్తున్నారు. కరెంటు బోరు బావులు, నీటి సౌలభ్యం ఉన్న రైతులు నెల రోజుల క్రితం నుంచి వరి సాగు పనులు ప్రారంభించారు. నారును సిద్ధం చేసుయిఖని దుక్కులు, దమ్ములు ముగించుకొని వరి నాట్లు మొదలుపెట్టారు. నీటి సౌలభ్యత తక్కువగా ఉన్న రైతులు మిర్చి, సోయా, సన్ ఫ్లవర్, నువ్వులు వంటి ఆరుతడి పంటల సాగు చేస్తున్నారు. ఈ సారి నియోజకవర్గంలో అక్కడక్కడా ఫామ్ ఆయిల్, డ్రాగన్ ఫ్రూట్, ఉద్యాన పంటలను సైతం రైతులు సాగు చేస్తున్నారు. పంటలను ముందస్తుగా అంచనా వేసిన వ్యవసాయాధికారులు అందుకు తగ్గట్టుగా ఎరువులు, మందులను అందుబాటులో ఉంచేందుకు తగు జాగ్రత్తలను సైతం తీసుకుంటున్నారు.

దాదాపు లక్ష ఎకరాల్లో సాగు

మెండోరా, బాల్కొండ, ముప్కాల్, ఏర్గట్ల, మండలాల్లో దాదాపు లక్ష ఎకరాల వరకు పంటలను సాగు చేస్తున్నట్లు వ్యవసాయాధికారులు ఒక అంచనా వేశారు. ఈ యాసంగిలో నియోజకవర్గంలో దాదాపుగా 80 వేల ఎకరాలకు పైగా వరి, 22 వేల ఎకరాల వరకు పసుపు, 10 వేల ఎకరాల మేర మొక్కజొన్న, 600 నుంచి 900 ఎకరాల్లో సోయా, 300 నుంచి 500 ఎకరాల్లో మినుములు, 3 వేల నుంచి 5 వేల ఎకరాల ఉద్యాన వన పంటలు, ఫామ్ ఆయిల్, ఇతర పంటలు సాగయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ విస్తీర్ణ అధికారులు (ఏఈవో)లు గ్రామ గ్రామన పర్యటిస్తూ రైతులకు పంటల సాగుపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. పంటల వివరాలు నమోదు చేసుకుంటున్నారు. వ్యవసాయశాఖ అంచనా మేరకు యూరియా 18,500 మెట్రిక్ టన్నులు, డీఏపీ 5 వేల మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ 7,300 మెట్రిక్ టన్నులు, పోటాష్ 2,100 మెట్రిక్ టన్నుల ఎరువుల అవసరం అయ్యే అవకాశం ఉందని, రైతుల అవసరం మేరకు ఎరువులను అందుబాటులో ఉంచేందుకు తగు చర్యలు తీసుకుంటామని వ్యవసాయాధికారులు తెలిపారు..

వరి సాగుచేస్తున్నా..

మిట్టపల్లి వెంకట్ రెడ్డి-రైతు-మెండోరా



నీటి సౌలభ్యత ఉండడంతో వరి సాగు చేస్తున్నాను. మూడెకరాల్లో వరి, నాలుగెకరాల్లో పసుపు, మూడెకరాల్లో మొక్కజొన్న వేశాను. సొంతంగా బోరు ఉండడంతో నీటి సమస్య లేదు. రైతు బంధు డబ్బులు, పెట్టుబడి ఖర్చులకు ఉపయోగపడుతున్నాయి. వాతావరణం అనుకూలించి పంట బాగా పండితే అదే మాకు జీవితం.

ఎరువులు, మందులు అందుబాటులో ఉండేలా చూడాలి

ఎట్టం మహేష్, రైతు, వేంపల్లి



నాకున్నా వ్యవసాయ భూముల్లో పలు రకాల పంటలు సాగు చేస్తున్న, వరి నాట్లు పూర్తి చేసి కలుపు తీసేందుకు సిద్ధంగా ఉన్నాం. వేసిన పంటల సాగుకు తగ్గట్టు ఎరువులు, మందులు అందుబాటులో ఉండేలా వ్యవసాయాధికారులు తగు చర్యలు తీసుకోవాలి.

రైతులకు అవగాహన కల్పిస్తున్నాం

మల్లయ్య, ఏడీఏ, భీంగల్

రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నాం. వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఏఈవోలు నిత్యం రైతులకు అందుబాటులో ఉంటున్నారు. రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్న స్థానికంగా అందుబాటులో ఉన్న ఏఈవోలను సంప్రదించాలి.

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడాకారిని దీపకు సత్కారం

- నగదు బహూకరణ

నవతెలంగాణ- నవీపేట్



క్రీడాకారినిని సన్మానిస్తున్న యూత్‌సభ్యులు, దళిత నాయకులు

మండలం కేంద్రంలోని దర్యాపూర్‌కు చెందిన మానికొల్ల కళావతి, బాబు రెండవ కుమార్తె దీప జాతీయస్థాయిలో సాఫ్ట్ బాల్ క్రీడాకారిణిగా గుర్తింపు పొందడంతో దుర్గ యూత్ సభ్యులు, దళిత సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు గురువారం మేమెంటో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జనవికాస్ సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు తెడ్డు పోశెట్టి, సాయిబాబా గౌడ్, పోసాని ఉపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతం నుండి దళిత, నిరుపేద కుటుంబంలో పుట్టిన దీప జాతీయ స్థాయిలో క్రీడాకారిణిగా గుర్తింపు పొందడం గ్రామస్తులందరికీ గర్వకారణమని అన్నారు. కులం, పేదరికం ఎదుగుదలకు అడ్డు కాదని దీప నిరూపించిందని ఆమెను ఆదర్శంగా తీసుకుని ఎదగాలని కోరారు. భవిష్యత్తులో ఆమెకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు బీహార్ రాష్ట్రానికి వెళ్లేందుకు ఖర్చుల నిమిత్తం జన వికాస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో 5వేల, బీడీ దాస్ 5వేల, ఉపాధ్యాయులు సురేష్ 2వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించారు. విద్యార్థిని దీప తల్లిదండ్రులను సన్మానించారు. డాక్టరేట్ సాధించిన వ్యాపారవేత్త బీడీ దాస్ చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడుతూ సత్కరించారు. కార్యక్రమంలో లోకం నర్సయ్య, సూరిబాబు, సురేష్, పోసాని, దేవరాజ్, దుర్గా యూత్ సభ్యులు గోపి, వినోద్, కుమార్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు
- చెన్నైలో 16 విద్యార్థి సంఘాల ర్యాలీ

నవతెలంగాణ-కంఠేశ్వర్



చలోఢిల్లీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి, నాయకులు

నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని నిజామాబాద్ జిల్లా ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని చలో చెన్నై పిలుపులో భాగంగా 16 విద్యార్థి సంఘాల ప్రతినిధులతో పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ అనిల్ మాట్లాడుతూ.. నూతన జాతీయ విద్యా విధానం దక్షిణ రాష్ట్రాలలో బలవంతంగా రుద్దడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని అన్నారు.

విద్యార్థులు, విద్యావేత్తల సూచనలు లేకుండా నేరుగా పార్లమెంట్లో అమలు చేసి రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. ఈ విధానం పూర్తిగా కార్పొరేట్ చేతుల్లో విద్యని అప్పగించేందుకే తీసుకువచ్చారని తెలిపారు. శాస్త్రీయ విద్యా విధానానికి ఇందులో సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు. వీటితోపాటు అయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించింది నాలుగు సంవత్సరాలు డిగ్రీ ప్రతిపాదన సరైంది కాదని అన్నారు. ఈ విధానం ప్రైవేటీకరణకు, కార్పొరేటీకరణకు వత్తాసు పలుకుతుందన్నారు. పిహెచ్‌డి స్కాలర్లకు వచ్చే స్కాలర్‌షిప్స్‌లో కోతలు విధిస్తుందని అన్నారు. విద్య రంగానికి వోట్ ఆన్ అకౌంట్ బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, మహేష్, దీపిక నాయకులు వేణు,జవహర్,సందీప్, బాపు రావు, తెలంగాణా యూనివర్సిటీ నాయకులు శివ, సురేష్, పూజా, అభిషేక్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడే వారిదే ఎర్ర జెండా

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మ

నవతెలంగాణ-ఆర్మూర్



సమావేశంలో పాల్గొన్న పశ్యపద్మ, జిల్లా నాయకులు

ప్రజా సమస్యలపై పోరాడే వారిదే ఎర్రజెండా అని, ప్రజా సమస్యలపై భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) అలుపెరుగని పోరాటాలు చేస్తుందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ అన్నారు.. పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమే మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ మతోన్మాద శక్తులను ప్రేరేపిస్తూ.రెండో సారి అధికారంలోకి వచ్చాక నల్లధనాన్ని అరికట్టి పేదల ఖాతాల్లో డబ్బులు వేసి ఆదుకుంటానని మోసపూరిత వాగ్దానాలు చేసి ఈ దేశ ప్రజలను నమ్మించి గోతుకోశారని అన్నారు. అధికారం కోసం ఎలాంటి మాటలైనా చెప్పడంలో ఒక నియంత హిట్లర్ పాలన కొనసాగిస్తుంటే మరోపక్క జిల్లాలో పసుపు బోర్డ్ ఏర్పాటు చేస్తానని చెప్పి ఎంపీగా గెలిచిన అరవింద్ తన పదవి కాలం మాయమాటలతో పూర్తి చేసుకుని,జిల్లా ప్రజలను మోసం చేశారని ఆమె గుర్తుకు చేశారు. ఈ సందర్భంగా కంజర భూమయ్య మాట్లాడుతూ... ప్రాణ త్యాగాలతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పుల కుప్పలుగా తయారు చేశారని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ నీళ్ళు, నిధులు, నియామకాలు.డబుల్ బెడ్రూంలు అంటూ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీలను అమలు చేయాకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. గడిచిన పది సంవత్సరాలు కేసిఆర్ పాలన వల్ల రాష్ట్రం అభివృద్ధిలో వెనకబడిందని తెలిపారు. అనంతరం సిపిఐ డివిజన్ కార్యదర్శి అరెపల్లి సాయిలు. మాట్లాడుతూ పట్టణంలో ప్రజల ఓట్లతో గెలిచిన కౌన్సిలర్లు అవిశ్వాసం అంటూ గ్రూప్ తగాదాలతోనే పాలన కొనసాగిస్తున్నారని వార్డుల్లో ప్రజల సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని అన్నారు.

సీపీఐలో చేరికలు...

అనంతరం.సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు. పశ్య పద్మ. కంజార భూమయ్య. అరేపల్లి సాయిలు అధ్వర్యంలో. బి ఆర్ ఎస్ ఎస్ సి సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి మాదిరి నరేష్. పచ్చల నడుకుడ గ్రామానికి చెందిన పలువురు సిపిఐ పార్టీలో చేరారు.

మధ్యంతర బడ్జెట్లో మధ్యతరగతికి మొండి చేయి

- ఆల్ పెన్షనర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రావు

నవతెలంగాణ-కంఠేశ్వర్



పేద, మధ్యతరగతి ప్రజలను మోసం చేసేలా కేంద్ర మధ్యంతర బడ్జెట్ ఉంది. ఆదాయపు పన్ను 10 లక్షల వరకు మినహాయింపు ఇస్తారని మధ్యతరగతి వర్గం ఆశించిందని కానీ ఎలాంటి మార్పులు లేకుండా మొండి చేయి చూపిందనిఆల్ పెన్షనర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు

రామ్మోహన్ రావు అన్నారు. కేవలం 25వేల స్టాండర్డ్ డిడక్షన్ లో పెంచి, స్లాబులలో ఎలాంటి మార్పులు చేయలేదని. ఇదే సమయంలో ధనవంతులకు, కార్పొరేట్లకు, పారిశ్రామికవేత్తలకు మాత్రం కార్పొరేట్ పన్నులో 30 నుండి 22 శాతానికి తగ్గించిందని తెలిపారు. దీనిని బట్టిఈ బడ్జెట్ ఎవరికోసం ఉద్దేశించబడిందో ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని కోరారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించామని బడ్జెట్లో చెప్పటం సిగ్గుచేటు

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ

నవతెలంగాణ-కంఠేశ్వర్



కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశ పెట్టిన బడ్జెట్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించామని నిర్మల సీతారామన్ చెప్పటం సిగ్గుచేటని తెలంగాణ రైతు సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ తరఫున జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ అన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయకుండా నామమాత్రంగా రైతులకి బోనస్ రూపంలో వారికి మొక్కజొన్నకి, గోధుమలకు ఇచ్చారు తప్ప మద్దతు ధర ఇవ్వలేదని తెలిపారు. పైగా రైతుల నడ్డి విడిచే విధంగా ఎరువులు విత్తనాల ధరలను విపరీతంగా పెంచేసి రైతులను నిలువునా ముంచిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ పెట్టుబడేదారులకు అనుకూలంగా వ్యవసాయ రంగాన్ని రైతాంగానికి దూరం చేయటం కోసం 3 నల్ల చట్టాలను తీసుకువచ్చిందని తెలిపారు. పెద్ద ఎత్తున ఆందోళన చేసి ప్రభుత్వం వెనక్కి తీసుకొనే వరకు రైతులు ఉద్యమాన్ని కొనసాగించారని అన్నారు. పోరాటం సందర్భంగా రాతపూర్వక ఇచ్చిన హామీని అమలు చేయకపోగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించామని చెప్పటం బడ్జెట్లో సిగ్గుచేటని అన్నారు. ఎంఎస్‌పి మద్దతు ధర రైతులు పెట్టిన పెట్టుబడిలో సగం కలిపి అన్ని పంటలకు ప్రకటించాలని తెలంగాణ రైతు సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం మూడు నల్లచట్టాలను దొడ్డి దారిన అమలు చేస్తుందని అన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-బాల్కొండ

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సంతోష్ కుమార్ గురువారం తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశం ఎంపీపీ యమగంటి లావణ్య అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులు సమావేశానికి హాజరుకావాలని ఎంపీడీవో తెలిపారు.

అర్ధరాత్రి ఇంట్లో చోరీ

నవతెలంగాణ-భీంగల్ రూరల్



మండలంలోని జగిర్యాల్ గ్రామంలో ఒక ఇంట్లో బంగారం నగదు చోరీ అయినట్టు తెలిపారు. ఇంటి యజమాని రెండు రోజుల క్రితం పుట్టింటికి వెళ్లింది. దీంతో బుధవారం అర్ధరాత్రి దొంగలు ఇంటి తాళాన్ని బద్దలు కొట్టి బంగారాన్ని, కొంత నగదును ఎత్తుకెళ్లారు. ఈమేరకు బాధితులు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కమ్యూనిటీ పోలీసింగ్

నవతెలంగాణ-బాల్కొండ

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంతోపాటు బస్సాపూర్, నాగపూర్ గ్రామాలలో గురువారం కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది గ్రామస్తులకు రోడ్డు భద్రత గురించి వివరిస్తూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పక ధరించాలని వాహనానికి సంబంధించి సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. అలాగే యువకులకు గంజాయి, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. అసాంఘిక ఘటనలపై ఫిర్యాదు కోసం 100 నెంబర్‌కు కాల్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పోలీసు శాఖ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ విట్టల్, కానిస్టేబుల్ సాయికుమార్, సుమన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సిండికేట్ కాకుండా చర్యలు చేపట్టాలి

- రైతు నాయకులు బుల్లెట్ రాంరెడ్డి

నవతెలంగాణ-ముప్కాల్

రైతులు కష్టపడి పండించిన ఎర్రజొన్న పంట కోతకు వస్తున్న సమయంలో దళారులు సిండికేట్ చేసే అవకాశం ఉందని, అందుకు అధికారులు ముందస్తుగా సిండికేట్ కాకుండా చర్యలు తీసుకోవాలని

'తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమితి' ఉభయ జిల్లాల రైతు అధ్యక్షులు బుల్లెట్ రాంరెడి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎర్రజొన్న క్వింటాలుకు రూ.5 వేలు చేస్తే బాగుంటుందని, తద్వారా రైతులు నష్టపోకుండా ఉంటారని తెలిపారు. రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలబడాలని అన్నారు. కార్యక్రమంలో రెంజర్ల గ్రామ రైతులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, చాకిర్యాల చిన్నారెడ్డి, తొర్తి రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

ఉద్యమాలు చేస్తేనే క్రీడా మైదానం దక్కుతుంది

- జిల్లా ఒలంపిక్ సంఘం

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

ఉద్యమాలు చేస్తేనే క్రీడా మైదానం దక్కుతుందని జిల్లా ఒలంపిక్ సంఘం నాయకులు అన్నారు. బుధవారం రాత్రి టీఎస్‌జీఓఎస్ భవనంలో జరిగిన జిల్లా ఒలంపిక్ సంఘ సమావేశంలో జిల్లా పూర్తి కార్యవర్గాన్ని జిల్లా ఒలంపిక్ సంఘం సభ్యుల ఏకగ్రీవ తీర్మానంతో ఎన్నుకున్నారు. పాట్రన్‌గా బాగిర్తి బాగా రెడ్డి, చైర్మన్‌గా అంద్యాల లింగయ్య, అసోసియేట్ ఉపాధ్యక్షులుగా అలుక కిషన్, నరాల రత్నాకర్, డేవిడ్, మీసాల శ్రీనివాసరావు, రఘునందన్ రెడ్డి, గాదరి సంజీవరెడ్డి అసోసియేటెడ్ కార్యదర్శులుగా కిషన్ రెడ్డి, వెంకటేశ్వరరావు, అబ్బయ్య, సలహా దారులుగా సాయగౌడ్,


ఎన్నికైన కార్యవర్గం

సుబ్బారావు, లీగల్ అడ్వైసర్ గా చిన్నరెడ్డి ని ఎన్నుకోవడం జరిగిందని జిల్లా ఒలంపిక్ సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఈగ సంజీవరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కలెక్టర్ మైదానాన్ని కూడా కాపాడుకోవాలని, అన్ని క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు ప్రజా ప్రతినిధుల దగ్గరికి వెళ్లి ఇప్పుడు ఉన్న మైదానాన్నే కాకుండా కూల గొట్టిన పాత కలెక్టర్ భవన స్థలాన్ని క్రీడామైదానాన్ని వినతి పత్రాలు అందజేస్తూ కాపాడుకోవాలని సూచించారు. కూల్చివేసిన ఎండిఓ భవన స్థలాన్ని ఇండోర్ స్టేడియం నిర్మించాలని, అలా నిర్మిస్తే క్రీడాకారులకు క్రీడలు మెరుగుపరడానికి ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. ఒలంపిక్ సంఘ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య మాట్లాడుతూ ఎంతోమంది జాతీయ, అంతర్జాతీయ, ప్రపంచ స్థాయి క్రీడాకారులున్న జిల్లాకు శిక్షకులు లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. క్రీడాకారులకు సాధన చేయడానికి గ్రౌండ్ ఉండాలని తెలిపారు. జిల్లా ఒలంపిక్ సంఘ చైర్మన్‌గా ఎన్నికైన అంద్యాల లింగన్న మాట్లాడుతూ ఒక్క నిజామాబాద్ జిల్లాలో మాత్రమే ఇండోర్ స్టేడియం, శిక్షకులు లేరని అన్నారు. జిల్లా నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధిస్తూ జిల్లాను ప్రపంచ స్థాయిలో పేరు తెస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, కోశాధికారి భూమారెడ్డి, సంయుక్త కార్యదర్శులు విజయ కాంతారావు, రాజాగౌడ్, అబ్దుల్ ఒమార్, నూతనంగా ఎన్నికైన డేవిడ్, గాదరి సంజీవరెడ్డి, వెంకటేశ్వరరావు, అబ్బయ్యా, ఈసి సభ్యులు యాసిన్, జావీద్, మనోజ్ కుమార్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

10/10 జిపిఎ సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకం

నవతెలంగాణ-మాచారెడ్డి

పాల్వంచ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం పదవ తరగతిలో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు గురువారం విద్యాసంస్థల చైర్మన్ గురువేంద్రరెడ్డి ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున రూ.40వేలను ప్రోత్సాహకంగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సంవత్సరం కూడా పాఠశాలలో 10కి 10 జీపీఏ తెచ్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎంపీటీసీ లావణ్య శేఖర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీని కలిసిన పాల్వంచ కాంగ్రెస్ నాయకులు


షబ్బీర్ అలీతో మంతరాజు

నవతెలంగాణ-మాచారెడ్డి

ప్రభుత్వ సలహాదారులుగా షబ్బీర్ అలీని కాంగ్రెస్ నాయకులు కలిశారు. ప్రభుత్వ సలహాదారులుగా నియమితులైనప్పటి నుంచి షబ్బీర్ అలీ మొదటిసారిగా గురువారం కామారెడ్డి నియోజకవర్గానికి రావడంతో పాల్వంచ మండలానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంతరాజు డి రాజయ్య కామాటి స్వామి అన్నారం రాజయ్య కుమ్మరి రాజయ్య షబ్బీర్ అలీ నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు

ఎమ్మెల్సీలు ఇవ్వకుండా బీఆర్ఎస్ అడ్డుకోవడం అన్యాయం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రొఫెసర్ కోదండరాం, జర్నలిస్టు అమర్ అలీ ఖాన్‌లకు ఎమ్మెల్సీలు కాకుండా బీఆర్ఎస్ ఆటంకాలు సృష్టించడం అన్యాయం అని సిపిఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య అన్నారు. గురువారం సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బి.రఘురాం లతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కంజర భూమయ్య మాట్లాడుతూ పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ తెలంగాణ ఉద్యమకారులను మరిచిందని, రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ అధినాయకత్వం బంధువులకే నామినేట్ పదవులు కట్టబెట్టడం జరిగిందని అన్నారు. ఆనాడు ఉద్యమకారులను గుర్తించకపోగా నేడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులైన ప్రొఫెసర్ కోదండరాం, జర్నలిస్ట్ అమేర్ అలీ ఖాన్ లను ఎమ్మెల్సీగా గుర్తిస్తే బీఆర్ఎస్ ఆటంకాలు పెట్టడం సరికాదని, వెంటనే హైకోర్టులో వేసిన పిటిషన్ను వెనుక్కు తీసుకోవాలని కోరారు.

బీబీఏ కాలేజీలకు ఏఐసిటిఈ అనుమతులు తప్పనిసరి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్, యూనివర్సిటీ అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్‌లతో సమావేశమయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డైరెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని కొత్తగా ఏర్పాటైన ఎంబీఏ, ఎంసీఏ, బిబిఏ, బిసిఏ కళాశాలలకు 2024-25 అకాడమిక్ ఇయర్ నుంచి(ఏఐసిటిఈ) అనుమతులు తప్పనిసరి అని సూచించారు. ఈ మేరకు అన్ని కళాశాలలు తప్పనిసరిగా అనుమతులకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పాత, కొత్త కళాశాలలకు (ఏఐసిటిఈ) గడువు ఫిబ్రవరి 7 వరకు పొడిగించిన నేపథ్యంలో అన్ని కళాశాలలు నిర్ణీత గడువులో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. (ఏఐసీటిఈ) అనుమతులులేని కళాశాలలకు వచ్చే ఏడాది నుంచి అనుబంధ గుర్తింపు ఇచ్చే ప్రసక్తి లేదని చెప్పారు. ఆన్లైన్ అప్లికేషన్ పూర్తి చేయడంలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను యూనివర్సిటీ తొలగించి సహకరించాలని కోరగా రిజిస్ట్రార్ తో చర్చించి విషయం నిపుణులతో వర్క్ షాప్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో అకాడమిక్ ఆడిట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఢిల్లీకి బయలుదేరిన పిడిఎస్‌యూ బృందం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నూతన జాతీయ విద్యా విధానం 2020ను రద్దు చేయాలని ఫిబ్రవరి 3 న ఢిల్లీ జంతర్ మంతర్‌లో జరిగే ధర్నా కి నిజామాబాద్ పిడిఎస్‌యూ జిల్లా బృందం గురువారం బయలు దేరారు. ఈ సందర్భంగా జిల్లా ప్రదాన జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ.. ఎన్ఈపి (2020) రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుందని, న్యూ ఎడ్యుకేషన్ పాలసీ(2020)లో నేడు ఉన్న అకాడమిక్ స్ట్రక్చర్ మార్చారన్నారు. నాలుగు సంవత్సరాల డిగ్రీ లో డ్రాప్ అవుట్ పెరిగే ప్రమాదం ఉందని, ప్రైవేటు విదేశీ యూనివర్సిటీలు మన దేశ విద్యారంగాన్ని కబలిస్తున్నాయని అన్నారు. దీనికి వ్యతిరేకంగా ఈనెల 3న ఢిల్లీ జంతర్ మంతర్ లో జరిగే ధర్నాలో విద్యార్థులు, మేధావులు టీచర్లు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బయలుదేరినవారిలో జిల్లా బృందం ప్రిన్స్, కార్తిక్, సంతోష్, రవీందర్, వంశీ, నిఖిల్, రామకృష్ణ, మనోజ్, పివైఎల్ నాయకులు నిశాంత్ ఉన్నారు.

ప్రజల ఆశలపై నీళ్లు చల్లిన కేంద్ర బడ్జెట్

- సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

నవతెలంగాణ-కంఠేశ్వర్



పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి సీతారామన్ ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సామాన్య మధ్యతరగతి ప్రజానీకాన్ని తీవ్ర నిరాశకు గురి చేసిందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలు ప్రవేశపెట్టిన పద్ధతుల్లోనే ఈ బడ్జెట్‌లో కూడా కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడుదారులకు ఉపయోగపడే పద్ధతుల్లో ఉందని తెలిపారు. ఎన్నికల ముందైనా పేదలకు సామాన్య మధ్యతరగతి ప్రజలకు ధరలు తగ్గిస్తారని ఎంతో ఆశతో ఎదురు చూసినప్పటికీ ప్రజల ఆశలపై నీళ్ల చల్లారని పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించకుండా ఆయిల్ కంపెనీలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కానీ రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీల అమలుకు కానీ నిధులను కేటాయించలేదని తెలిపారు. నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు ఏర్పాటు చేయటానికి నిధులను కేటాయించకపోవడంతో పాటు మూసివేసిన చెక్కెర పరిశ్రమలను ప్రారంభించటానికి నిధులు కేటాయించలేదని పసుపునకు కనీస మద్దతు ధరకు కావలసిన బోనస్ను నిర్ణయించలేదని ఆయన అన్నారు.

జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

- క్విజ్ పోటీలో విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం 2024 క్యాలెండర్ గురువారం ఆవిష్కరించారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం సైతం ఏర్పాటు చేశారు. నిజామాబాద్‌లో జరిగిన జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం 2024 క్యాలెండర్ ఆవిష్కరణ, జాతీయ క్రీడా దినోత్సవని పురస్కరించుకొని నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమం జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు టి విద్యాసాగర్ రెడ్డి అధ్యక్షతన ఆవిష్కరణ చేశారు. ఈగ సంజీవరెడ్డి స్వగృహంలో ఈకార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షులు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం చైర్మన్ ఈగ సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం తరపు భారత ఆర్చరి సంఘం ఉపాధ్యక్షునిగా



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పలువురు

నూతనంగా ఎన్నికైన ఈగ సంజీవరెడ్డి ని ఘనంగా సత్కరించారు. ఈగ సంజీవరెడ్డి క్యాలెండర్ ఆవిష్కరించారు. ఒలంపిక్ భవనం తో పాటు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం భవనాన్ని కూడా మంజూరు చేయించడానికి కలెక్టర్ కి వినతి పత్రం ఇస్తానని సంజీవరెడ్డి తెలిపారు. అధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ.. వ్యాయామ ఉపాధ్యాయ పోస్టుల అప్‌గ్రేడేషన్‌కు ప్రయత్నిస్తున్నామని అన్నారు. సర్వీస్ లో ఉన్న బి పెడ్ పూర్తి చేసిన వారికి ఇన్ సర్వీసులో ఎంపేడ్ అవకాశం వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రధాన కార్యదర్శి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అసోసియేట్ అధ్యక్షులు సురేందర్, కోశాధికారి రాజేందర్ , వెంకటేష్ శ్వరరావు,ఉపాధ్యక్షులు కె సునీత , బి శ్యామ్, నరేందర్,వి అనురాధ, శ్రీలత, అజ్మత్ ఖాన్, సంయుక్త కార్యదర్శులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

పాలకవర్గాలకు సన్మానం


బోధన్: సన్మానం పొందిన పాలకవర్గం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్/బోధన్

సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గురువారం జడ్పీటీసీ సభ్యుడు మనోహర్‌రెడ్డి ఆత్మకూరు గ్రామపంచాయతీ పాలకవర్గానికి శాలువాతో సత్కరించి సన్మానించారు. సర్పంచ్ బాల్‌రెడ్డితో పాటు పాలకవర్గ సభ్యులు ఉన్నారు.

బోధన్ : మండలంలోని అమ్దాపూర్ గ్రామంలో ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసుకున్న గ్రామపంచాయతీ పాలకవర్గమైన సర్పంచ్, వార్డు సభ్యులకు గ్రామస్తులు గురువారం శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అలాగే గ్రామ పంచాయతీ స్థాయి అధికారులకు, సిబ్బందికి సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ సిర్ప మంజుల మాట్లాడుతూ.. ఐదేళ్ల పరిపాలన కాలంలో గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు సిర్ప సుదర్శన్, ఉపసర్పంచ్ సంగోజీ రాధాకృష్ణ పాల్గొన్నారు.

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

నవతెలంగాణ-మెండోర

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన సేవలను అందించాలని ఎంపిపి బురుకల సుకన్య కమలాకర్ అన్నారు. గురువారం ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన సేవలు అందించాలని కోరారు. అధికారులు ప్రజలకు జవాబుదారీగా విధులు నిర్వహించాలని సూచించారు. విద్యుత్, సాగునీటి సమస్యలు రాకుండా సంబంధిత అధికారులు దృష్టి సారించాలని కోరారు. సమిష్టిగా కృషి చేస్తేనే మండలాభివృద్ధి సాధ్యమని అన్నారు. అందులో బాగంగా అన్ని శాఖల అధికారులు మండలంలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఆరు గ్యారంటీ ల ప్రజాపాలన లో రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు లు చేసుకున్న కుటుంబాలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన వెంటనే కార్డులు మంజూరు చేస్తామని అన్నారు. ఇంకా రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకునే వారు మీ సేవా కేంద్రాలలో దరఖాస్తులు



మాట్లాడుతున్న ఎంపీడీవో

చేసుకుని సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ ఇతర పంటలు వేసుకునే రైతులు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో పంటలు పండించే రైతులకు 50శాతం సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాస్, తహసీల్దార్ సంతోష్, డిసిసిబి డైరెక్టర్ నాగంపెట్.శేఖర్ రెడ్డి, వైస్ ఎంపిపి పడాల.సరస్వతి రవీందర్ గౌడ్, జడ్పీటిసి తలారి గంగాధర్ , కో-ఆప్షన్ మెంబర్ బాబా, ఎంపిటిసి లు పుప్పాల.రాజేశ్వర్, నడిపి భూమన్న, గ్రామ సెక్రెటరీలు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ముస్లిం మైనారిటీల రిలే నిరాహార దీక్షలు గురువారంతో 5వ రోజుకు చేరుకున్నారు. మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్ పై ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గినట్లు ప్రత్యేక అధికారి ఆర్డీవో వినోద్ కుమార్ పత్రికా ముఖంగా ప్రకటించారన్నారు. ప్రొసీడింగ్స్ మినిట్స్ అదేరోజు కలెక్టరు కు పంపగా, కలెక్టరు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి రిపోర్టు పంపి దాదాపు 28 రోజులు గడుస్తుందని తెలిపారు. ముస్లిం కమిటీ పెద్దలు దీక్షలో ఉన్నవారికి పూల దండలు వేసి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ కౌన్సిలర్లు ఇంతియాజ్ హుస్సేన్, అబ్దుల్ రహమాన్, అతిఖ్ ఉద్దీన్, ఫయాజ్ మైనారిటీ నాయకులు మాట్లాడారు. ప్రజల విశ్వాసం, కౌన్సిలర్ల విశ్వాసం కోల్పోయిన మున్సిపల్ మాజీ చైర్ పర్సన్‌పై మున్సిపల్ నిబంధనల ప్రకారం ప్రత్యేక మున్సిపల్ సమావేశంలో ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గిన తరువాత కూడా ఇంతవరకు ముస్లిం మైనారిటీ వర్గానికి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్నా ఇంచార్జి చైర్మన్ గా నియమించకుండా జాప్యం చేయడాన్ని ఖండించారు.

ఆలయ పనులు ప్రారంభం

నవతెలంగాణ-నందిపేట్

మండలకేంద్రంలో నంది గుడి ఆలయ ప్రాంగణంలో సుందరీకరణ, వీరభద్ర స్వామి ఆలయ నిర్మాణం పనులు శ్రీశ్రీశ్రీ కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు మంగి రాములు మహరాజ్ చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. శివరాత్రి ఉత్సవాలకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసి, అంగరంగ వైభవంగా శివరాత్రి ఉత్సవాలను జరుపుతామని ఆలయ కమిటీ చైర్మన్ మచ్చర్ల సాగర్ తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కిషన్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు నవీన్, మచ్చర్ల చిన్న సాయన్న, ప్రసాద్ పాల్గొన్నారు.

మైనారిటీ ప్రభుత్వ ఉద్యోగుల డివిజన్ అధ్యక్షునిగా అశ్వక్ హైమద్

నవతెలంగాణ-ఆర్మూర్

డివిజన్ ప్రభుత్వ ఉద్యోగుల తెలంగాణ స్టేట్ మైనారిటీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ ఎన్నికలు ఇటీవల నిర్వహించారు. డివిజన్ అధ్యక్షునిగా మహమ్మద్ అశ్వక్ హైమద్‌ను ఎన్నుకున్నట్టు స్టేట్ అధ్యక్షులు మొహిసిన్ గురువారం తెలిపారు. ఎన్నికల అధికారిగా జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హరిఫుద్దీన్ కాజా మోహినిద్దీన్ వ్యవహరించారు.

బేకరీలో కుళ్ళిన కేకులు

- పట్టించుకోని యాజమాన్యం


బేకరీలో కుళ్లిన కేకును చూపుతున్న వినియోగదారులు

నవతెలంగాణ ఆర్మూర్

పట్టణంలోని బాలాజీ పెట్రోల్ పంపు ఎదురుగా నున్న డాల్ఫిన్ బెంగళూర్ బేకరీలో కుళ్ళిన కేకులు విక్రయించడంతో గురువారం పలువురు అస్వస్థతకు గురయ్యారు. బాధితులు కుళ్ళిన కేక్‌ను చూయించిన యజమాని పట్టించుకోక నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మికి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వచ్చి బేకరీ దుకాణాన్ని సీజ్ చేయాలని బాధితులు డిమాండ్ చేశారు. కుళ్లిన కేక్ తినడంతో బాధితులకు గొంతు నొప్పి కావడంతో ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు. దీంతో పట్టణ ఇన్చార్జి కమిషనర్ భూమేశ్వర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేష్‌కు ఫిర్యాదు చేయడంతో బేకరీ దుకాణానికి వచ్చి కుళ్ళిన కేకులను పరిశీలించారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న బేకరీ దుకాణం యజమానిపై చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు. బేకరీ దుకాణాన్ని సీజ్ చేయాలని పలువురు డిమాండ్ చేశారు. అవసరమైతే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని బాధితులు తెలిపారు.

ముగిసిన కరాటే శిక్షణ శిబిరం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ఆత్మస్థైర్యం కోసం ప్రారంభించిన కరాటే శిక్షణ శిబిరం గురువారంతో ముగిసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసుపుల సాయన్న తెలిపారు. గత సంవత్సరం నవంబర్ ఒకటవ తేదీన మార్షల్ ఆర్ట్స్ కరాటే శిక్షణ శిబిరాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్ పోటీల్లో పాఠశాల విద్యార్థినిలు లోలకు భవాని తమ్మల్ల పెళ్లి రిషితలు ద్వితీయ స్థానాన్ని సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కరాటే శిక్షణ కార్యక్రమంను శిక్షకులు అవినాష్, శివానిలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ కరాటే లో మంచి శిక్షణ ఇచ్చిన శిక్షకులను ప్రధానోపాధ్యాయులు సాయన్న, ఫిజికల్ డైరెక్టర్ నాగభూషణం, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

వెదజల్లే పద్ధతిలో వరి సాగుతో అధిక లాభాలు

- మండల వ్యవసాయ అధికారి మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలో వెదజల్లే పద్ధతిలో సాగుచేసిన వరి పంటను గురువారం పరిశీలించి యాసంగి వరి పంటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను గురించి రైతులకు వివరించినట్లు మండల వ్యవసాయ అధికారి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెదజల్లే పద్ధతిలో ఒక వ్యక్తి ఒక రోజులో 4 ఎకరాల వరకు విత్తనాన్ని వెదజల్లి వరిని సాగు చేసుకోవచ్చాన్నారు. ఈ పద్ధతిలో సాగు చేయడం వల్ల కూలీల కొరతను అధిగమించవచ్చని తెలిపారు. నారుమడి యజమాన్యం, నాట్లు వేయడానికి అవసరమయ్యే ఖర్చులు సుమారుగా ఐదు నుంచి 8 వేల రూపాయలను ఆదా


పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

చేసుకోవచ్చని అన్నారు. 10 కిలోల విత్తనం ఎకరానికి సరిపోతుందని, విత్తన ఖర్చును కూడా ఆదా చేసుకోవచ్చని, ఈ పద్ధతిలో సాగు చేసిన వరి 10 నుంచి 15 రోజుల ముందుగానే కోతకు వస్తుందని తెలిపారు. ఈ పద్ధతిలో కలుపు యజమాన్యం విత్తనాన్ని వెదజల్లిన 48 గంటల్లోపు ఒకసారి, 15 నుంచి 25 రోజుల్లోపు ఒకసారి గడ్డి మందును పిచికారి చేసుకుని కలుపును నియంత్రించుకోవాలని తెలిపారు. యాసంగి వరి సాగులో ప్రధానంగా జింకు లోపం ఏర్పడుతుందని, రైతులు గమనించిన వెంటనే రెండు గ్రాముల జింకు సల్ఫేట్ లీటర్ నీటికి కలుపుకొని పిచికారీ చేయాలి లేదా సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని పిచికారి చేయాలని తెలిపారు. మొగి పురుగు కాండం తొలుచు పురుగు నివారణకు రైతులు కారటప్ హైడ్రా క్లోరైడ్ ప్లస్ ఇమామెక్టిన్ బెంజైట్ లేదా క్లోరాంతర నీలిప్రోలు గుళికలు వాడుకొని నియంత్రించుకోవాలని రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఈఓ నిహారిక, రైతులు పాల్గొన్నారు.